నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 10-5-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 249 | పేజీలు: 4 | వెల: రూ.1/-

ఇసుక తరలింపుతో ప్రమాదం

-కరోనా రవాణా అవుతుందన్న శ్రీధర్ బాబు

హైదరాబాద్,మే9(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ఇసుక సరఫరాతో కరోనా వ్యాప్తి చెందే అవకాశం ఉందని కాంగ్రెస్ నేత శ్రీధర్‌బాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక తరలింపు కోసం పనిచేసేవారికి ఎలాంటి పరీక్షలు చేయడంలేదని తప్పుబట్టారు. సకాలంలో పరీక్షలు చేసే సామర్థ్యం రావాలన్నారు. అప్పుడే ఎవరికి పాజిటివ్ ఉందో లేదో తెలుస్తుందన్నారు. కేంద్రం రూ.1.70లక్షల కోట్ల ప్యాకేజీ ప్రకటించి చేతులు దులుపుకొందని ఆరోపించారు. ప్రతి కుటుంబానికి రూ.7500 ఇవ్వాలన్న కాంగ్రెస్ అధినేత రాహుల్ సూచనను పక్కనపెట్టారని చెప్పారు. విద్యుత్ సంస్కరణల విషయంలో రాష్ట్రాలహక్కులు లాక్కొనే ప్రయత్నాన్ని ఖండిస్తున్నామని, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రంతో రాజీలేని పోరాటం చేయాలని శ్రీధర్‌బాబు చెప్పారు. ఇదిలావుంటే ప్రపంచమంతా కరోనాతో అల్లాడుతుంటే.. నల్లమలలో మాత్రం యురేనియం కోసం సర్వే జరుగుతోందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. యురేనియం తవ్వకాలు జరగవని అసెంబ్లీలో మంత్రి కేసీఆర్ ప్రకటించారు కానీ.. ఇటీవల నల్లమలలో మళ్లీ సర్వేలు జరుగుతున్నాయని తెలిపారు. సర్వే కోసం యురేనియం కార్పొరేషన్ నిధులు కూడా కేటాయించిందని చెప్పారు.

దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

24గంటల్లో 95మంది మృతి

కరోనా వివరాల్లో వెల్లడి

న్యూఢిల్లీ,మే9(ఆర్ఎన్ఎ): గడిచిన 24గంటల్లో 95మంది కరోనాతో మరణించినట్లు కేంద్రం తెలిపింది. దేశంలో కరోనావైరస్ కేసులు పెరుగుతూనే ఉన్నాయి. కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం వరకు 59662 మందికి సోకగా..17847మంది డిశ్చార్జ్ అయ్యారు.

కాగా ఇప్పటి వరకు వైరస్ తో 1981 మంది మృతి చెందగా..3320 కొత్త కేసులు నమోదయ్యాయి. ఢిల్లీలో కరోనా కేసులు 6వేలు దాటినట్లు తెలుస్తోంది. మరోవైపు విదేశాల్లో ఉన్న భారతీయులు స్వ2దేశానికి చేరుకుంటున్నారు. లాక్ డౌన్ కారణంగా ఇతర దేశాల్లో ఉన్న భారతీయుల్ని స్వదేశానికి తెచ్చేందుకు కేంద్రం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా బంగ్లాదేశ్, యుఎఇ, మస్కట్, మలేషియాలో ఉన్న భారతీయుల్ని ఓడలు, విమానాల ద్వారా స్వదేశానికి తరలించింది.వీరందనిని నేరుగా క్వారంటైన్ కేంద్రాలకు తరలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 3.86 మిలియన్ల మందికి పైగా నవల కరోనావైరస్ సోకినట్లు తెలుస్తోంది. ఇప్పటికే 2,68,620 మంది మరణించారు. కరోనాతో యుఎన్ తరువాత 30,000మరణాలతో ఎక్కువ నమోదైన దేశంగా ప్రపంచంలోనే ఇటలీ మూడో స్థానంలో నిలిచింది.

ధాన్యం సేకరణలో అగ్రభాగాన తెలంగాణ : కెటిఆర్

హైదరాబాద్,మే9(ఆర్ఎన్ఎ): రబీలో ధాన్యం సేకరణలో తెలంగాణ అగ్రభాగాన నిలిచినట్లు మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ తన ట్విట్టర్ ద్వారా స్పష్టం చేసినట్లు కేటీఆర్ తెలిపారు. ధాన్యం సేకరణలో తెలంగాణ అగ్రభాగాన నిలవడం.. తెలంగాణ రైతులు, ప్రజానీకం గర్వించదగ్గ సందర్భమని కేటీఆర్ అన్నారు. ఆరేళ్ల లోపే సీఎం కేసీఆర్ నేతృత్వంలో అద్భుతమైన మార్పు కనిపిస్తోందని కేటీఆర్ అన్నారు. దేశ వ్యాప్తంగా గోధుమలు, బియ్యం కొనుగోళ్లు చేసినట్లు ట్విట్టర్‌లో కేంద్ర మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 50 లక్షల టన్నుల బియ్యం కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. 50 లక్షల టన్నుల బియ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వాటా 44.36 లక్షల టన్నులు అని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ నుంచి 34.36 లక్షల టన్నుల బియ్యం కొనుగోలు చేయగా, ఏపీ నుంచి 10 లక్షల టన్నుల బియ్యం కొనుగోలు చేసినట్లు కేంద్రమంత్రి తెల్పిపారు.

దశలవారీగా ఎత్తేసినా ప్రమాదమే

వ్యాక్సిన్ వచ్చేవరకు కరోనాతో సహజీవనం చేయాల్సిందే
కరోనా కంట్రోల్‌పై ఇదే స్ఫూర్తి కొనసాగాలి
మున్సిపల్ అధికారులతో మంత్రి కెటిఆర్ సమీక్ష

హైదరాబాద్,మే9(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో దశలవారీగా లాక్‌డౌన్ ఎత్తివేసిన తర్వాత కరోనా వ్యాప్తిచెందే అవకాశం ఉందని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. కావునా వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. పట్టణాల్లో సరి, బేసి విధానంలో దుకాణాల నిర్వహణను పర్యవేక్షించాలన్నారు. వ్యాక్సిన్ వచ్చేవరకు కరోనాతో సహజీవనం చేయాల్సిన పరిస్థితి నెలకొని ఉందన్నారు. కరోనా కట్టడికి అవసరమైన మార్గదర్శకాలను ఆరోగ్య, పురపాలకశాఖలు విడుదల చేస్తాయని తెలిపారు. కరోనా కట్టడిలో కీలకపాత్ర వహిస్తున్న మున్సిపల్ కమిషనర్లను మంత్రి కేటీఆర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో కరోనా కట్టడికి భవిష్యత్తులోనూ చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మున్సిపల్ శాఖపై మంత్రి కేటీఆర్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పురపాలక కమిషనర్లు, అదనపు కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. భేటీలో మాన్సూన్ యాక్షన్ ఎ÷–లాన్‌పైనా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... మాస్కుల వినియోగం, భౌతికదూరం పాటించడం, శానిటైజర్ల వినియోగాన్ని కొనసాగించాలన్నారు. సీజనల్ వ్యాధుల క్యాలెండర్ ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వానాకాలంలో వచ్చే డెంగీ తదితర వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. యాంటీ లార్వా యాక్టివిటీస్ కార్యక్రమాన్ని రేపట్నుంచే ప్రారంభించాలన్నారు. డెంగీ నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి పట్టణంలో మురుగుకాల్వలను శుభ్రంచేసి చెత్తను తరలించాలని చెప్పారు. ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని వాటిని అమలు చేయాలన్నారు. ప్రతి పట్టణంలో మ్యాన్ హోల్ మరమ్మతులు పూర్తిచేయాలన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది రక్షణ కవచాలు, మాస్కులు లేకుండా పనిచేయరాదన్నారు. అలా కనిపిస్తే పూర్తి బాధ్యత మున్సిపల్ కమిషనర్లదేనని హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్మికులకు వారానికోసారి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. రూ. 830 కోట్ల పట్టణ ప్రగతి నిధులతో చేపట్టిన పనులపై నివేదిక పంపాల్సిందిగా కమిషనర్లను మంత్రి కేటీఆర్ ఆదేశించారు. అలాగే శానిటైజేషన్ కార్యక్రమాలు యధావిధిగా సాగాలన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు
ఒక ఎస్ఐ కూడా దుర్మరణం

రాయ్‌పూర్,మే9(ఆర్ఎన్ఎ): ఛత్తీస్‌గఢ్ రాయ్‌పూర్ జిల్లా మన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పర్ధోనీ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులను పోలీసులు మట్టుబెట్టారు. వారిలో ఇద్దరు కీలక నేతలు ఉన్నారు. మావోయిస్టులను జరిపిన ఎదురుకాల్పుల్లో ఎస్సై ఎస్.కె. శర్మ చనిపోయినట్లు అధికారులు చెప్పారు. శుక్రవారం రాత్రి 10:30 గంటల సమయంలో పర్‌ధోనీ గ్రామం దగ్గర ఎన్‌కౌంటర్ జరిగింది. యాంటీ మావోయిస్ట్ ఆపరేషన్ చేస్తున్న సమయంలో మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. వారిని ఎదుర్కొనేందుకు పోలీసులు ఎదురుదాడికి దిగారు. సబ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.కె. శర్మ ఫైరింగ్‌లో చనిపోయారని రాజ్‌నంద్‌గోన్స్ ఎస్పీజితేంద్ర శుక్లా చెప్పారు. మావోయిస్ట్ డివిజనల్ కమిటీ మెంబర్లు అశోక్, ఏరియా కమిటీ మెంబర్ కృష్ణతో పాటు మరో ఇద్దరు మహిళా మెంబర్లను సరిత, ప్రమిలను సిబ్బంది మట్టుబెట్టినట్లు చెప్పారు. ఘటనా స్థలంలో ఏకే?47 రైఫిల్స్, ఎస్ఎల్ఆర్, రెండు 315బోర్ రైఫిల్స్, కొన్ని ఆయుధాలు, వస్తువులు స్వాధీనం చేసుకున్నామన్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లను కలిపి ఎంఎంసీ జోన్‌గా చేసుకుని కార్యకలాపాలు సాగించాలని మావోయిస్టులు ఎ÷–లాన్ చేసుకున్నారని ఎస్పీ చెప్పారు. ఈ ఎమ్ఎమ్‌సీ జోన్ కింద దాదాపు 180 మంది మావోయిస్టులు పని చేస్తున్నట్లు తెలిందని ఛత్తీస్‌గఢ్ సీనియర్ ఆఫీసర్ ఒకరు చెప్పారు. వారిలో చాలా మంది సౌత్ బస్తార్‌కు చెందిన వారిగా తెలిసిందన్నారు.

బ్యాంకులకు మరో 400కోట్లు ఎగవేత

బియ్యం వ్యాపార కంపెనీ బురిడీ

న్యూఢిల్లీ,మే9(ఆర్ఎన్ఎ): మరో బ్యాంక్ డిఫాల్టర్ దేశం విడిచి వెళ్లాడు. ఎస్బీఐతో పాటు ఇతర బ్యాంకుల వద్ద సుమారు 400 కోట్లు రుణం తీసుకున్న ఆ డిఫాల్టర్ పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీకి చెందిన బాస్మతి బియ్యం ఎగుమతిదారులు రామ్‌దేవ్ ఇంటర్నేషనల్ సంస్థ ఓనర్లు ఈ కేసులో డిఫాల్టర్లుగా ఉన్నారు. ఈ కేసును సీబీఐ విచారిస్తున్నది. మొత్తం ఆరు బ్యాంకుల నుంచి వాళ్లు రుణం తీసుకున్నారు. 2016 నుంచి ఆ డిఫాల్టర్లు మిస్సింగ్‌లో ఉన్నట్లు తేలింది. 2016లోనే ఆ బ్యాంకును మొండి బాకీల కింద లిస్టు చేశారు. అయితే ఫిబ్రవరి 25వ తేదీన ఎస్బీఐ.. డిఫాల్టర్‌పై ఫిర్యాదు నమోదు చేసింది. అయితే సీబీఐ ఏప్రిల్ 28వ తేదీన కేసు బుక్ చేసింది. రామ్‌దేవ్ ఇంటర్నేషనల్ కంపెనీ సుమారు 411 కోట్లు రుణం తీసుకున్నది. దాంట్లో 173.11 కోట్లు ఎస్బీఐ నుంచి, 76.09 కోట్ల కెనరా బ్యాంకు నుంచి, 64.31 కోట్లు యునియన్ బ్యాంక్ నుంచి, 51.31 కోట్లు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి, 36.91 కోట్లు కార్పొరేషన్ బ్యాంకు నుంచి, 12.27 కోట్లు ఐడీబీఐ బ్యాంకుల నుంచి రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. సీబీఐ ఫిర్యాదు మేరకు.. సీబీఐ ఆ కంపెనీ డైరక్టర్లు నరేశ్ కుమార్, సురేశ్ కుమార్, సంగీత, ఇతరులపై కేసును నమోదు చేసింది. ఫోర్జరీ, చీటింగ్ కేసులను సీబీఐ రిజిస్టర్ చేసింది.

ఎలాంటి కరోనా లక్షణాలు లేవు

అయినా 16మందికి కరోనా పాజిటివ్
క్వారంటైన్‌లో ఉంచి చికిత్సతో నెగెటివ్
యూపి ఘటనపై ఆశ్చర్యంలో వైద్యులు

లక్నో,మే9(ఆర్ఎన్ఎ): ఎలాంటి లక్షణాలు లేకుండా కుటుంబలోని 16మందికి కరోనా సోకింది. వారందరిని క్వారంటైన్‌కు తరలించి చికిత్స అందించి కాపాడారు. ఈ ఘటన యూపిలో జరిగింది. ఇప్పుడు వారంతా ఆనందంగా ఉన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మొరాదాబాద్ నుంచి వచ్చిన ఓ కుటుంబంలోని వారందరికీ కరోనా పాజిటివ్ వచ్చింది. ఈ కుటుంబంలోని 2 సంవత్సరాల పిల్లల నుంచి 60 సంవత్సరాల వయస్సు వరకు మొత్తం 16 మందికి కరోనా మహమ్మారి సోకింది.

కాని వారెవరికీ అనారోగ్య లక్షణాలు లేవు. సంఘటన వివరాల్లోకి వెళితే వామిఖ్ ఖాన్ అనే వ్యక్తి సోదరుడు కలిసిన వ్యక్తికి కరోనా వచ్చిందని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఖాన్ సోదరుడికి ఏప్రిల్ 10వ తేదీన కోవిడ్–19 పరీక్షలు నిర్వహించారు.

టెస్ట్ రిజల్ట్ పాజిటివ్ రావడంతో ఖాన్ ఇంటికి 40 మంది పోలీసులు, అధికారులు చేరుకున్నారు. ఆ సంఘటనను గుర్తు చేసుకుంటూ ఖాన్ పెద్ద ఎత్తున పోలీసులు రావడంతో ఇంట్లో వాళ్లమంతా భయపడిపోయామన్నారు. కాలనీ మొత్తం భయాందోళనకు గురైంది. మాకు ప్రభుత్వ అధికారుల పట్ల గౌరవం ఉంది కాబట్టి వారికి సహకరించాం మా కుటుంబంలోని మొత్తం 16 మందిని ఏప్రిల్ 14వ తేదీన మొరాదాబాద్ నగరంలోని ఐఎఫ్‌టీఎమ్ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన క్వారంటైన్‌కు తరలించారు.

ప్రతీ గదికి ఇద్దరు చొప్పున ఎనిమది గదుల్లో మమ్ములను ఉంచారు. ఆరోగ్యశాఖ నిబంధనలు అనుసరించి కరోనా లక్షణాలు ఉన్నవారికి మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహించాలి. మా కుటుంబంలో ఎవరికీ వ్యాధి లక్షణాలు కనిపించలేదు. నాలుగు రోజుల అనంతరం తప్పనిసరి పరిస్థితుల్లో అందరికీ వైద్యపరీక్షలు నిర్వహించారు. కుటుంబంలోని అందరికీ పాజిటీవ్ అని తేలింది. ఫలితాల ఆధారంగా మా అందరినీ తీర్థంకర్ మహావీర్ విశ్వవిద్యాలయంలోని ఐసోలేషన్ వార్డుల్లోకి తరలించారు. చికిత్స అందిస్తున్నప్పుకు కాని, అంతకు ముందు కాని మాకు ఎవరికీ అనారోగ్య లక్షణాలు లేవు. ఈ విషయం డాక్టర్లకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఏడు రోజుల చికిత్స అనంతరం ఒక్కొక్కరికీ నెగిటివ్ రావడం ప్రారంభమైంది. మూడు సార్లు పరీక్ష నిర్వహించిన అనంతరం నెగిటివ్ రావడంతో అందరినీ మే 1వ తేదీన ఇంటికి పంపించారని తెలిపారు.

ఢిల్లీలోని ఎయిమ్స్‌లోని ల్యాబ్ మెడిసిన్ విభాగంలో డాక్టర్ రాజీవ్ రంజన్ మాట్లాడుతూ... రోగికి వైరస్ సోకినప్పుడు దగ్గు, జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలు ఉండాలని కానీ వీరికి ఎటువంటి లక్షణాలు లేవు.

రోగ నిరోధక శక్తి ఎక్కువ ఉండటం వల్ల ఇలా జరిగి ఉండవచ్చు. దీనిపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి కేసులు ఇంకా రావచ్చాని అనుకుంటున్నామని పేర్కొన్నారు. వామిఖ్‌ఖాన్ మాట్లాడుతూ... కరోనా వైరస్ గురించి ఆందోళన చెందవద్దు భయపడొద్దు.. జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వైద్యులు, సిబ్బంది మంచి చికిత్స అందించారు. వారందరికీ మా కుటుంబ సభ్యుల అందరి తరపున కృతజ్ఞతలు. ఎవరైనా వ్యాధి లక్షణాలు ఉన్నవారిని కలిసినా, వ్యాధి లక్షణాలు ఉన్నా దాచి పెట్టకుండా పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరీక్షలు చేయించుకుంటే మన ప్రాణాలే కాకుండా పక్కవారి ప్రాణాలను కాపాడి దేశానికి, మన ప్రాంతానికి సేవ చేసిన వారమవుతామని పిలుపునిచ్చారు.

వృద్ధాశ్రమంలో ఎస్పీ నిత్యావసరాల పంపిణీ...

నిర్మల్, మే9: నిర్మల్ పట్టణంలోని సోమవారపుపేట్‌లోని వృద్ధాశ్రమాన్ని జిల్లా ఎస్పీ సి.శశిధర్ రాజు సందర్శించి అక్కడ ఉన్న వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి సౌజన్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నిత్యవసర సరుకులలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వృద్ధాప్యానికి రాక తప్పదని అందరూ ఉండి అనాథల అత్తమామలను తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించడం మంచి పద్ధతి కాదన్నారు. వృద్ధాశ్రమ వ్యవస్థకు భారతీయ సంస్కృతి వ్యతిరేకమని అందుకే ఆ వ్యవస్థకు నాంది పలికి వృద్ధులకు కుటుంబసభ్యులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పిల్లల భవిష్యత్తు కోసం కష్టమంతా ధారపోసి ప్రయోజకులను చేసిన తర్వాత వారిని పిల్లలు పట్టించుకోకపోవడం బాధ కలిగిస్తోందన్నారు. కరోనా వైరస్ జీవన శైలిలో మార్పులు తీసుకు వచ్చిందని ప్రస్తుతం రోగాలు, పబ్బులు, పార్కులు అన్ని మూతపడ్డాయని అన్నారు. గత కొద్ది రోజులుగా ప్రజలు కుటుంబ సభ్యులతో గడపడం వల్ల మమతానురాగాలు పెంపొందాయని అన్నారు. తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవం, గురువులు అన్ని వారేనని అందుకే వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, నిర్మల్ డిఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఎస్పీ ఇన్స్పెక్టర్ వెంకటేష్, నిర్మల్ పట్టణ సిఐ జాన్ దివాకర్, ఆర్ఐ వెంకటి, ఎంటిఓ వినోద్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ కోసం 13 కిలోమీటర్లు నడక

కలెక్టర్ స్పందనతో అందిన సరుకు

కోల్‌కతా,మే9(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ లాక్‌డౌన్ కారణంగా పేదల బతుకులు అస్తవ్యస్తమయ్యాయి. జీవనోపాధి కోల్పోవడంతో వారు ఆకలితో అలమటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక వేదనాభరిత ఉదంతం చోటుచేసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా పరిధిలోని బనియాపుకుర్ గ్రామానికి చెందిన మార్గరెట్ హన్స్‌దాకు చేదు అనుభవం ఎదురయ్యింది. మార్గరెట్ తన 6 నెలల శిశువును ఎత్తుకుని, 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్లాక్ ఆఫీస్‌కు రేషన్ కోసం నడుచుకుంటూ వెళ్లింది. ఆమె భర్త చందన్ బెంగళూరులో కూలీగా పనిచేస్తున్నాడు. లాక్‌డౌన్ కారణంగా అక్కడే చిక్కుకుపోయాడు. ఈ సందర్భంగా మార్గరెట్ మాట్లాడుతూ ... నేను నా తిండి గురించి పట్టించుకోకపోయినా, రోజుకు రెండుసార్లు నా బిడ్డల కడుపు నింపాలి. అందుకే ఆందోళన చెందుతున్నాను. నా బిడ్డకు 6 నెలలు. నాకు మరో మూడున్నర ఏళ్ల అమ్మాయి, ఎనిమిదేళ్ల కుమారుడు కూడా ఉన్నారు. లాక్‌డౌన్ ప్రారంభమైనప్పటి నుంచి తిండికి ఇబ్బందులు పడుతున్నాం. పైగా మాకు రేషన్ కార్డు కూడా లేదని మార్గరెట్ తెలిపింది. ఆమె సమస్యను తెలుసుకున్నసంబంధిత అధికారి హర్ధన్ దేవ్ ఆమెకు రేషన్ కిట్ అందించారు.

ఇవాంక పిఎస్‌కు కరోనా పాజిటివ్

వైట్‌హౌజ్‌లో కఠిన ఆంక్షలు అమలు

న్యూయార్క్,మే9(ఆర్ఎన్ఎ): అమెరికాలో కరోనా విజృంభిస్తున్న వేళ ఏకంగా వైట్‌హౌజ్ ఉద్యోగులను కూడా వదిలేలా లేనట్లుంది. నాలుగు రోజుల క్రితం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పర్సనల్ వాలెట్‌లోని ఒకరికి పాజిటివ్ నిర్ధారణ అయిన నేపథ్యంలో అందరూ వైరస్ సోకకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటున్నారు. ట్రంప్ కుమార్తె ఇవాంకకు పర్సనల్ సెక్రటరీకి రెండు రోజుల క్రితం కరోనా పాజిటివ్‌గా తేలింది. దాంతో ఇవాంక, ఆమె భర్త కుష్నర్ ఇద్దరూ కొవిడ్–19 పరీక్షలకు హాజరుకాగా.. వారిద్దరికీ నెగెటివ్‌గా తేలింది. కరోనా పాజిటివ్‌గా తేలిన పీఎస్ గత కొంతకాలంగా ఇవాంక వద్ద పనిచేయడం లేదని వైట్‌హౌజ్ తెలిపింది. ఇవాంక పీఎస్‌కు పాజిటివ్ రావడంతో వైట్‌హౌజ్‌లో పాజిటివ్ కేసుల సంఖ్య మూడుకు చేరుకొన్నది. ఈ నేపథ్యంలో వైట్‌హౌజ్‌లోని ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలన్న నిబంధన తీసుకొచ్చారు.

బెంగాల్లో వలసకూలీలకు అన్యాయం

కేంద్ర చర్యలకు అడ్డుపడుతున్న మమత సర్కార్
మమతకు ఘాటుగా లేఖ రాసిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,మే9(ఆర్ఎన్ఎ): కేంద్రం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. వలస కూలీలకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఇదే విషయాన్ని పేర్కొంటూ ఈ మేరకు ఆయన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తాజాగా లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు అడ్డంకులు కల్పించడంపై అమిత్ షా విచారం వ్యక్తం చేశారు. పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా ఉన్న వలస కూలీలు తమ స్వస్థలాలకు చేరుకునేందుకు కేంద్రం రైలు ప్రయాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. కాగా ఈ రైళ్లను పశ్చిమ బెంగాల్‌లోకి అడుగుపెట్టనీయడం లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి మద్దతు లభించడం లేదని పేర్కొంటూ మమతా బెనర్జీకి లేఖ రాశారు. ఈ చర్య వలస కూలీల పట్ల పశ్చిమ బెంగాల్ చేస్తున్న అన్యాయమేనన్నారు. ఇది వారిని ఇంకా ఎక్కువ కష్టాలకు గురిచేస్తుందన్నారు. కరోనా సంక్షోభం ప్రారంభం నుంచి కేంద్రం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూనే ఉంది. వాస్తవాలను దాచి మరణాలను తక్కువగా చేసి చూపిస్తుందంది. కాగా ఈ క్లిష్ట సమయంలో రాష్ట్రానికి సహాయంగా ఉండాల్సిన కేంద్రం పోలిటికల్ వైరస్‌ను వ్యాప్తి చేస్తుందని టీఎంసీ ఎంపీ డెరిక్ వో బ్రెయిన్ అన్నారు. పరిస్థితిని ట్యాకిల్ చేయడంలో మమతా సర్కార్ పేలవమైన ప్రదర్శన చూపిందన్న ప్రచారాన్ని కేంద్రం చేయాలనుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

ఆస్తిపన్ను ఎంతున్నా పరిమితి లేకుండా ప్రోత్సాహకం

పరిమితిని ఎత్తేసిన మున్సిపల్ శాఖ

హైదరాబాద్,మే9(ఆర్ఎన్ఎ): పట్టణాల్లో ఆస్తిపన్నుపై పరిమితిని ఎత్తివేస్తూ పురపాలకశాఖ నిర్ణయం వెలువరించింది. వార్షిక ఆస్తిపన్ను రూ. 30 వేల వరకు ఉన్న పరిమితిని ఎత్తేసింది. ఆస్తిపన్ను ఎంత ఉన్నా మే 31లోగా పన్ను చెల్లిస్తే 5 శాతం ప్రోత్సాహకం ఇస్తోంది. రెసిడెన్షియల్, కమిర్షియల్ కేటగిరీల వారీగా ఎర్లీబర్డ్ ప్రోత్సాహకం వర్తించనుంది. రాష్ట్రంలో రేపట్నుంచి సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమం చేపట్టనున్నారు. ప్రతి ఆదివారం పది గంటలకు.. పది నిమిషాలు పేరిట నివారణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. పురపాలకశాఖ రేపు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ప్రజాప్రతినిధులు అందరినీ కలుపుకొని ముందుకుపోవాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. ప్రతిఒక్కరూ ఇళ్లలోనే ఉండి దోమల నివారణ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

కువైట్ బయల్దేరిన ఎయిరిండియా విమానం

హైదరాబాద్, మే 9: కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో విదేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఇందులో భాగంగా వందే భారత్ మిషన్‌ను ప్రారంభించింది. విదేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకొచ్చేందుకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక తొలి ఎయిరిండియా విమానం శనివారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయల్దేరి వెళ్లింది. కువైట్ నుంచి వచ్చేందుకు ఇప్పటికే చాలా మంది సిద్ధమవగా, తొలి విమా నంలో 155 మందిని హైదరాబాద్ తీసుకు రానున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు కువైట్ చేరుకొన్న విమానం.. ప్రయాణికులతో కలిసి రాత్రి 9 గంటలకు హైదరాబాద్ రానున్నదని ఎయిరిండియా అధికారులు తెలిపారు.

సర్వేను ప్రశ్నించిన విండో మాజీ ఛైర్మన్ అరెస్ట్

కరీంనగర్,మే9(నేటినిజం ప్రతినిధి): జిల్లాలోని గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో నోటీసులు ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. విషయం తెలిసిన గంగాధర మాజీ సింగిల్ విండో ఛైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి అక్కడకు చేరుకుని అధికారులను ప్రశ్నించారు. వెంటనే ఆయనపై ఎమ్మార్వో కొమల్ రెడ్డి గంగాధర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు జైపాల్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. మరోవైపు జైపాల్‌రెడ్డి అరెస్ట్‌ను నిరసిస్తూ ఆయన అనుచరులు పెద్ద ఎత్తున పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చారు. స్టేషన్ ముందు రాస్తారోకో నిర్వహించడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

కరోనా కట్టడి చర్యలు పాటించాల్సిందే: డిజిపి

హైదరాబాద్,మే9(ఆర్ఎన్ఎ): కరోపనా సంక్రమణకు గురికాకుండా రిస్క్‌ను తగ్గించుకునే మార్గాలను రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి ట్విట్టర్ ద్వారా తెలియజేశారు. మాస్కులు ధరించడం, శానిటైజర్లను ఉపయో గించడం, తరుచుగా చేతులు శుభ్రపరుచుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, భౌతిక దూరం పాటించడం వంటి చర్యలు వ్యాక్సిన్ కనుగొనేంత వరకు మన జీవన విధానంగా ఉండాలన్నారు. కోవిడ్–19 భారిన పడకుండా ఓ వ్యక్తి తనను తాను రక్షించుకునేందుకు వీటన్నింటిని పాటించాల్సిందిగా పేర్కొన్నారు. అప్పుడే మనమంతా కరోనాకు దూరంగా ఉండగలమన్నారు.

చరిత్రలో నేటినిజం

(మే 10 నయనతారా సెహగల్ జననం)

-రాధశ్రీ

సెల్: 9494481210

జీవిత సత్యం..సముద్రం ద్వారా..

నేటినిజం
ఆదివారం 10-5-2020

జీవితాన్ని గురించిన సత్యం సముద్రం చెబుతూనే ఉంటుంది. కెరటం ఎంతగా ఉవ్వెత్తున ఎగసినా కిందకు పడక తప్పదని. తనలో ఎన్ని అలజడులున్నా పైకి గంభీరంగా జీవితం సాగించాలని చెప్పకనే చెబుతుంది. జీవితంలో జయాపజయాలు సహజమే అనే ఆలోచన లేనంతవరకు మనిషి జీవితానికి దూరం అవుతూనే ఉంటాడు. అలాకాదు జయం ఉంటేనే జీవితం లేకుంటే చనిపోవడమే పరిష్కారం అనుకోవడం ఎంతవరకు సమంజసం? కోల్పోతున్న ఆత్మస్థైర్యం, ఊహించిన ఉద్యోగ అవకాశాలు, జీవితంపై అవగాహన, బాంధవ్యాలలో వచ్చే మార్పులు కారణంతో ఆత్మహత్యల పర్వం నిత్యం కొనసాగుతుండటం పట్ల పరిస్థితి అయోమయంలో పడేస్తోంది. కాకుంటే ఈ ఆత్మహత్యలన్నీ ఉన్నత స్థాయికి సంబంధించిన వారి నుండే కావడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటే సరైన కారణం ఇది అని ఎప్పటికీ చెప్పలేము. కానీ అంతకు తెగించడానికి కారణాలు గుర్తించేందుకు వీలు ఉంటుందని మాత్రం విశ్లేషకులు చెబుతున్నారు. సామాన్యంగా ఒక వ్యక్తి మానసిక స్థైర్యాన్ని కోల్పోవడం అనేది కేవలం కుటుంబ వాతావరణమే 90 శాతం కారణం అవుతుందని తెలుస్తోంది. బయట ఎన్ని అవమానాలు, అపజయాలు ఎదురుచూసినా సరే ఇంటికి రాగానే కాస్తంత ప్రేమ, ఓదార్పు లేకుంటే ఆ మనిషి మానసిక స్థైర్యాన్ని పూర్తిగా కోల్పోతాడు. మరొక కారణం ఏమిటంటే జన్యుపరంగా కూడా ఈ గుణం అబ్బుతుందని చెబుతున్నారు. అంటే కుటుంబంలో ఎవరైనా ఈ విధంగా మరణించినట్లైతే, తర్వాతి వారిపై ఆ ప్రభావం వుంటుందంటున్నారు. తన గురించి తప్పుగా చాలా మంది మాట్లాడుకుంటున్నారని, తాను ఓడిపోయినా బాగా జరిగిందని అందరూ అనుకుంటున్నారని తమలో తామే ఊహించుకుంటూ ఉంటారు. ఆత్మన్యూనత అనేది చాలా విచిత్రమైన జబ్బు. ఒకవేళ తన బాధను ఎవరికైనా చెప్పుకుందామంటే మరింత లోకువ అయిపోతానేమో, లేక ఆ వ్యక్తి ఈ విషయాల్ని మరికొందరికి చేరవేస్తాడేమో అని వాపోతూ తమ పరిస్థితిని తమలోనే తాము దాచుకుని కుమిలిపోతుంటారు. కాకుంటే ప్రతి మనిషికి ఒత్తిడి అనేది సహజం. కానీ ఆవొత్తిడిని తట్టుకోవాలంటే నా అనేవారి అండ ఎంతో అవసరం.ఎపుడైతే తాను ఆశించినంత అండను తాను ఎపుడైతే పొందలేకపోతాడో ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతుంటారు. మరో విషయంలోకి వెళితే ఒక వ్యక్తి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రయాణిస్తుంటే కొందరు స్వార్థపరులు వేసే నిందలకో, కొందరు అసూయాపరులు వేసే అడ్డంకులకో ఆ లక్ష్యం నామరూపాలు లేకుండా పోయినపుడో కూడా ఇలాంటివి జరుగుతాయని తెలిపారు. అందుకే ఏ విషయాన్నైనా తల్లితండ్రులతో చాలా స్పష్టంగా చర్చించే విదేశీ సంస్కృతి ఎంతో మంచిదని తెలిపారు. మన దేశంలో సెలబ్రెటీలు తమకెన్ని సమస్యలు వచ్చినా ఎవరితోనూ చెప్పకుండా తమలో తామే కృంగిపోవడం జరుగుతుంది. కాకుంటే ఒక్కటి అందరూ గుర్తుంచుకోవాలి. జనం కాకుల్లాంటివారు. ఒకరు కా మరొకరు కా అనడం జరుగుతుంది. ఒకరి తప్పును ఎత్తిచూపి హేళన చేయడానికి అనేకమంది ఉంటారు. మళ్లీ వారే ఒక ఉన్నత స్థానంలోకి వచ్చినపుడు ఆ హేళన చేసినవారే పొగడటం మొదలుపెడతారు. ఇలాంటి సమాజానికి జడిసి జీవితాన్ని అంతం చేసుకోవడం ఎంతవరకు అనేది ఆలోచించాలి..!!

లాక్‌డౌన్ ఎత్తివేత వ్యూహమేమిటో

మరోమారు కేంద్రానికి రాహుల్ ప్రశ్న

అధ్యక్ష బాధ్యతల సంగతి ముగిసిన వ్యవహారమని వ్యాఖ్య

న్యూఢిల్లీ,మే9(ఆర్ఎన్ఎ): కేంద్ర ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన చర్యల పట్ల పారదర్శకంగా ఉండాలన్నారు. లాక్‌డౌన్‌ను ఎప్పుడు ఎత్తి వేస్తారు, ఏ అంశాల ఆధారంగా లాక్‌డౌన్ ఎత్తివేత జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. వాస్తవానికి ఇప్పుడు ప్రభుత్వాలను విమర్శించే సమయం కాదు అని, కానీ లాక్‌డౌన్ ఎత్తివేసేందుకు ఓ ప్రణాళిక అవసరం అని రాహుల్ అన్నారు. రెడ్, గ్రీన్, ఆరెంజ్ జోన్లతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు రాహుల్ తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. జాతీయ స్థాయిలో జోన్ల విభజన జరిగిందని, అయితే ఆ జోన్ల విభజన పక్రియ జిల్లా మెజిస్ట్రేట్ స్థాయిలో జరగాలన్నారు. జాతీయ స్థాయిలో రెడ్ జోన్లుగా ప్రకటించిన జిల్లాలు వాస్తవానికి గ్రీన్ జోన్లు మాత్రమే అని కాంగ్రెస్ పాలిత సీఎంలు చెబుతున్నట్లు రాహుల్ తెలిపారు. నష్టపోయిన రాష్ట్రాలను ఏ విధంగా ఆదుకుంటారో చెప్పాలన్నారు. అయితే సమగ్ర వ్యూహం ఏమిటో చెప్పి ముందుకు పోతే మంచిదన్నారు. మరోవైపు అధ్యక్ష బాధ్యతలు తిరిగి చేపట్టడంపై రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. లాక్‌డౌన్ నేపథ్యంలో ఆయన శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విలేకరులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా 'కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు తిరిగి చేపడతారా?' అన్న ప్రశ్నకు ఆయన స్పందించారు.నేను రాసిచ్చిన ఉత్తరానికి బద్ధుడనై ఉంటా. అది ముగిసిన అధ్యాయం. ఆ విషయంలో నా వైఖరేంటి అనేది ఉత్తరంలోనే తెలిపా. అది ముగిసిన అధ్యాయం అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. లాక్‌డౌన్ నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థపై రాహుల్ గాంధీ ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ రాజన్, నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అలాగే వివిధ రంగాల ప్రముఖులతో రాహుల్ సంభాషించారు. ఈ నేపథ్యంలో అధ్యక్షత బాధ్యతల్లోకి రాహుల్ తిరిగి రానున్నారన్న ప్రచారం విపరీతంగా జరిగింది. దీనిపై కూడా రాహుల్ స్పందించారు. చాలా మంది ప్రముఖులతో నేను సంభాషించా. ఆ సంభాషణలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. వాటిని సంగ్రహించి దేశ ప్రజల ముందు ఉంచాలనుకుంటున్నా. అంతేకానీ అందులో ఎలాంటి వ్యూహమూ లేదని రాహుల్ స్పష్టం చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఘోరంగా ఓటమి చవిచూడటంతో ఓ ఉత్తరం రాసి రాహుల్ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. గతసార్వత్రిక ఎన్నికల పరాజయానికి బాధ్యత వహిస్తూ అధ్యక్ష బాధ్యతకు రాజీనామా చేస్తున్నా. ఆ పరాజయానికి నేనే బాధ్యుడ్ని. పార్టీకి నా సేవలు ఎప్పుడు అవసరమైనా నేను వారికి అందుబాటులో ఉంటా. సలహాలు కూడా ఇస్తుంటా అని రాహుల్ ఆ లేఖలో పేర్కొన్నారు.

జిల్లాలో నెలరోజులుగా ఒక్క కేసు లేదు

-అధికారుల కృషి అభినందనీయం: మంత్రి

మహబూబ్‌నగర్,మే9(ఆర్ఎన్ఎ): జిల్లాలో గడిచిన నెల రోజుల నుంచి ఒక్క కేసుకూడా నమోదు కాలేదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. కరోనా కట్టడిలో జిల్లా అధికారులు కష్టపడి పనిచేస్తున్నారని ఆయన కితాబిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కరోనా వైరస్‌పై ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్‌పర్సన్, కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు పాల్గొన్నారు. విపత్కర సమయంలో రైతులు ఇబ్బందులు పడొద్దని, రుణమాఫీ డబ్బులను బ్యాంకులో జమ చేశామని తెలిపారు. రుణమాఫీ గురించి గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. జిల్లాలోని ప్రతి ఊర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా రైతుబజార్లు ఏర్పాటు చేశామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు వచ్చినవారికి క్వారంటైన్ ముద్ర వేయాలని, వారంతా స్వీయ నిర్బంధంలో ఉండాలని విజ్ఞప్తి చేశారు. వారి వివరాలను రిజిస్టర్ నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతిఒక్కరు లాక్‌డౌన్ నిబంధనలను పాటించాలని, పట్టణాలు, గ్రామాల్లో గుంపులుగా ఉండొద్దని సూచించారు. లాక్‌డౌన్‌లో సహకరించిన దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల్లో మాదిరిగానే మున్సిపాలిటీల్లో వార్డు కమిటీలు వేయాలని సూచించారు. మున్సిపల్ పట్టణాల్లో 50 శాతం దుకాణాలు తెరవాలన్నారు. నారాయణపేట జిల్లాలో కూడా కఠిన చర్యలు తీసుకోవడంతోనే కరోనాను కట్టడి చేయగలిగామని వెల్లడించారు. ఇదిలావుంటే లాక్‌డౌన్ నియమాలను పాటిస్తూనే లాక్‌డౌన్ పిరియడ్‌ను సద్వినియోగం చేసుకుని రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగర్- జడ్చర్ల రోడ్డు విస్తరణ పనులతో పాటు పట్టణంలోని మిగతా ప్రధాన రోడ్డు విస్తరణ పనులను ప్రస్తుతం వేగవంతంగా కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. లాక్‌డౌన్ కాలాన్ని ఇందుకు సద్వినియోగం చేసుకున్నట్లు వివరించారు. రోడ్డు విస్తరణకు సహకరిస్తున్న ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

కరోనాపై మరో భయంకర ప్రచారం

శృంగారం ద్వారానూ సంక్రమించే అవకాశం

న్యూఢిల్లీ,మే9(ఆర్ఎన్ఎ): మహమ్మారి కరోనా వైరస్‌కు సంబంధించి వ్యాప్తిపై ఇప్పుడు అనేక రకాలుగా అనుమానాలు వస్తున్నాయి. ఏయే రకాలుగా ఇది వ్యాప్తి చెందుతుందన్న దానిపై ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. గాలా దవ్‌ఆరా, పాలద్వారా, కూరగాయల ద్వారా వ్యాప్తిని ఇప్పటికే తిరస్కరించారు. అయితే మరో నమ్మలేని నిజం వెలుగు చూసింది. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఈ వైరస్ గురించి ప్రజల్లో ఇప్పటికీ చాలా అనుమానేలే ఉన్నాయి. కరోనా బారిన పడిన వ్యక్తి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు వచ్చే తుంపర్లతో కరోనా వ్యాప్తి చెందుతుందనే అక్షర సత్యం. అందుకే ప్రజలు మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని నిపుణులు, ప్రభుత్వాలు పదేపదే చెబుతున్నాయి. అయితే ఈ వైరస్ గాలి ద్వారా కూడా సోకుతుందని వార్తలు వచ్చినా తగిన ఆధారాలు లేవు. అయితే తాజాగా శృంగారం ద్వారా కూడా కరోనా వచ్చే అవకాశాలు ఉన్నాయని చెబుతోంది చైనాకు చెందిన ఓ అధ్యయన బృందం. షాంగిక్యూ మున్సిపల్ ఆస్పత్రిలో కరోనా నుంచి కోలుకుంటున్న 38 మంది కరోనా బాధితులపై పరిశోధకులు అధ్యయనం చేశారు. వీరిలో ఆరుగురి వీర్యంలో కరోనా వైరస్ ఉన్నట్లు గుర్తించారు. అయితే మహమ్మారి కరోనా వైరస్ వీర్యంలో ఎన్ని రోజులు ఉంటుందో చెప్పలేకపోయారు. ఈ ఆరుగురిలో ఇద్దరు కోలుసుకోగా.. నలుగురు పరిస్థితి విషమంగా ఉంది. అయితే శృంగారం ద్వారా వ్యాప్తి చెందుతుందా అనేదానిపై పరిశోధకులు ఏ నిర్ణయానికి రాలేకపోతున్నారు. వీర్యంలో కరోనా ఉన్నంత మాత్రానా శృంగారం ద్వారా మరొకరికి వస్తుందని చెప్పలేం. ఒకవేళ అదే రుజువైతే శృంగారానికి దూరంగా ఉండటమో, కండోమ్ వాడటమో చేయాలి. కరోనా లక్షణాలు కనిపిస్తే శృంగారానికి దూరంగా ఉంటేనే మంచిది' అని చైనా పరిశోధకులు పేర్కొంటున్నారు. ఆ అంశంపై అధ్యయనం చేసి రూపొందించిన నివేదికను జామా నెట్‌వర్క్ వెల్లడించింది. ఇక ఎబోలా, జికా వంటి వైరస్‌లు శృంగారాం ద్వారా కూడా వ్యాపిస్తాయన్న విషయం తెలిసిందే.

ప్రభుత్వాల నిర్లక్ష్యానికి పరాకాష్ట

హైదరాబాద్, మే 9 (ఆర్ఎన్ఎ): కరోనా లాక్‌డౌన్ ఎందరో జీవితాలను ఛిద్రం చేస్తోంది. గత రెండు నెలలుగా పరిస్థితులను గమనిస్తే కేంద్రం దూరదృష్టి లోపం కారణంగా అనేకులు నానాయాతన పడుతున్నారు. ముఖ్యంగా వలసకూలీల వేదన వర్ణనాతీతంగా ఉంది. వారిని గుర్తించి సొంతూళ్లకు పంపాలన్న విన్నపాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. కాలేకడుపులను పట్టుకుని,మూటాముల్లె, పిల్లలతో రోడ్డెంబడి నడుస్తూ వందల కిలోమీటర్లు వెళుతున్నా కనికరంల ఏని పాలకులు మనముందున్నారు. నిజానికి వారిని స్వస్థలాలకు పంపి ఉంటే దుర్ఘటనలు జరిగేవి కావు. కానీ వలసజీవులు పడుతున్న ఈ కష్టాలకు మహారాష్ట్రలోని నాందేడ్ డివిజన్‌లో జల్నా-ఔరంగాబాద్‌ల మధ్య రైల్వే పట్టాలపై శుక్రవారం 17 మంది వలసకూలీలు మరణించిన ఉదంతం పరాకాష్ట అని చెప్పాలి. ఇదో రకంగా ప్రభుత్వం చేసిన హత్యలుగానే భావించాలి. వారు ఎండలో పడి ప ఓతుంటే శివసేన కూటమిలో ఉన్న ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు. మొన్నటికి మొన్న ఓ స్వచ్ఛంద సంస్థ వసలకూలీలు దాదాపు 42 మంది మరణించారని ప్రాథమిక నివేదిక వెంబడించింది. వీరంతా కూడా నడుస్తూ వెళుతున్న సందర్భంలోనే చనిపోయారు. అయితే ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని, పూర్తి నివేదికలో వెల్లడిస్తామని పేర్కొంది. ఇలా లాక్‌డౌన్ కారణంగా లక్షలాది కుటుంబాలు చెల్లాచెదు రయ్యాయి. దీనికి బాధ్యులు ఎవరు. కరోనా వైరస్ మహమ్మారిని ఎదుర్కొనడానికి రెండు నెలల క్రితం విధించిన దేశవ్యాప్త లాక్‌డౌన్ కారణంగా వలసకూలీలు,పేదలు ఎంతగా దుర్భరజీవితాన్ని అనుభవిస్తున్నారో పాలకులు గుర్తించాలి. నోట్ల రద్దు సమయంలోనూ సామాన్యులే సమిధలయ్యారు. ఇప్పుడు కూడా అంతకు మించి దుర్భర పరిస్థితులు ఉన్నాయి. ప్రతి సంక్షోభానికి మొదటగా బలయ్యేదీ నిర్భాగ్యులే కావడం విషాకరంగా చూడాలి. నిజానికి లాక్‌డౌన్ ఎంతకాలం ఉంటుందన్నది తెలియదు. ఓ వారం పదిరోజులయితే ఎవరైనా భరిస్తారు. కానీ ఇలా నెలల తరబడి పేదలను కట్టేసి వారి ఆలనాపాలనా చూడకపోవడం వల్లే వారంతా మూటాముల్లె సర్దుకుని రోడ్డెక్కుతున్నా పాలకులు పట్టించుకోలదనడానిక రైలు దుర్ఘటనే నిదర్శనం. రైల్లు నడవడం లేదన్న భరోసాతోనే వారంతా నడుచుకుంటూ వచ్చి రైలుపట్టాలపై సేదదీరారు. మామూలు రోజుల్లో అయితే వారు అలా పడుకుంటారని అనుకోవడానికి లేదు. మహారాష్ట్రలోని జల్నా నుంచి 850 కిలోమీటర్ల దూరంలోని మధ్యప్రదేశ్‌లో వున్న తమ స్వస్థలానికి పోయేందుకు బయల్దేరిన ఈ వలసకూలీలంతా మార్గమధ్యంలో అలసి, విశ్రమించడానికి రైల్వే ట్రాక్‌ను ఎంచుకుని గాఢనిద్రలోకి జారుకున్నప్పుడు ఈ దుర్ఘటన జరిగింది. వీరంతా రైళ్లు రావన్న ధీమాలో పడుకున్న వారే అని గుర్తించాలి. నలభై అయిదు రోజులుగా అర్ధాకలితోనో, పస్తులతోనో కాలంగడిపి చివరకు లాభం లేదనుకుని సొంతూళ్లకు బయలుదేరారు. వారిని క్షేమంగా తరలించే కార్యక్రమాన్ని చేపట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఆ వలసకూలీల మరణంతో అయినా ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో నరకయాతన పడుతున్న కుటుంబాలకు సాయపడాలి. చనిపోయిన కూలీల కుటుంబాలకు రూ. 5లక్షల చొప్పున పరిహారం ఇస్తామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే చేసిన ప్రకటన స్వాంతన చేకూర్చేలా లేదు. వారిని ఆయా రాష్ట్రాల సిఎంలతో మాట్లాడి పంపివుంటే ఈ దుర్ఘటన జరిగి ఉండేది కాదు. ప్రధాన రహదారులపై నడుచు కుంటూ వెళ్తే చెక్‌పోస్టుల వద్ద పోలీసులు నిలువరించడం వంటి ఘటనలు దేశవ్యాప్తం గా ఇంకా జరుగుతూనే ఉన్నాయి. వారిని తాత్కాలిక శిబిరాలకు తరలిస్తుండటం ఆపి తరలింపు చర్యలు చేపట్టాలి. అభాగ్యులంతా రైలు పట్టాలనే నమ్ముకుని వాటిపై నడుస్తున్న ఘటనలు పునరావృతం కాకుండా చేయాలి. అన్నిటితోపాటు రైళ్లు కూడా ఆగిపోయాయని అనుకోబట్టే వలసకూలీలు పట్టాల వెంట నడుస్తున్నారు. సరుకు రవాణా యథావిధిగా సాగుతోందన్న సమాచారం వారికి లేకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందని గుర్తించాలి.కేవలం పని దొరుకుతుందంటే ఎన్ని వేల కిలోమీటర్ల దూరమైనా వెళ్లడం అలవాటైన వలసజీవులు ఇక బతుకు దుర్భరం కావడంతోనే పని స్థలాన్ని వదిలి సొంతూర్లో గంజి తాగైనా బతుకుదామని బయలుదేరుతున్న దృశ్యాలు కలచివేస్తున్నాయి. రహదారుల పొడవునా, పట్టాల మీదుగా నిత్యం నడుస్తున్న వారూ... చెట్ల కిందనో, మరొకచోటనో సేదతీరుతున్న వారూ ఇప్పటికీ కనబడుతూనే వున్నారు.లాక్‌డౌన్ ప్రకటించాక వారిలో చాలామందికి ఎటువంటి ఆసరా దొరకలేదు. ఈ కష్టకాలంలో దాదాపు అన్ని రంగాలూ వలసజీవుల పట్ల చాలా నిర్దయగా ప్రవర్తించాయి. ఇన్నాళ్లుగా తమ సొంతం అనుకున్న నగరాలు కాస్తా నడిరోడ్డుపై నిలబెడుతుంటే ఆ వలసజీవులు విస్తుపోయారు. వలసకూలీలను చేరేయడానికి రైళ్లు నడుస్తున్నాయని తెలిసినా అందుకోసం విధించిన నిబంధనలు, డాక్టర్ సర్టిఫికెట్ వగైరాల కోసం చేయి తడపలేక అనేకమంది నడకనే నమ్ముకుంటున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి రైళ్లలో వెళ్లడానికి నమోదు చేయించుకుంటున్నవారి సంఖ్య చూస్తే గుండె గుభేలు మంటుంది. దేశ వ్యాప్తంగా 20 లక్షలమంది రైలు ప్రయాణాలకు నమోదు చేసుకున్నారని అయిదారు రోజులక్రితం అధికారులు ప్రకటించారు. ఈసంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే వుంది. దీనికి సమాంతరంగా నడకదారిన వెళ్లేవారు వెళ్తూనే వున్నారు. చంటిపిల్లలతో, వృద్ధులతో, గర్భిణిలతో... మోయలేని బరువులతో ఎందరెందరో నడుస్తూనే వున్నారు. సత్తువ సరిపోక, ఆకలిదప్పులు తీరక మార్గమధ్యంలో కొందరు మరణిస్తున్నారు. ఇలాంటి ఘటనలపై తోణ చర్యలు తీసుకోవాలి. ఈ దేశ పునర్నిర్మాణంలో వారు భాగస్వాములు. వారు లేకుంటే దేశ పురోగతే లేదు. దీనిని గుర్తించకుండా మన జిడిపిని లెక్కలు వేసుకుంటే లాభం లేదు.

వలసకార్మికుల గోడు పట్టని పాలకులు

పసనిచేయించుకున్న వారు సైతం వదిలేశారు

కర్నాటక ఆపాలని చూసినా సాధ్యం కాని వైనం

బెంగళూరు,మే9(ఆర్ఎన్ఎ): నిర్మాణ రంగం పునఃప్రారంభానికి వలస కూలీలు అవసరం గనుక రైళ్లు రద్దు చేస్తున్నామని ఇటీవల కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. అంటే వారి అవసరం ఉందని కర్నాటక ప్రభుత్వం చెప్పకనే చెప్పింది. అయితే వారు సొంతూళ్లకు వెళ్లకుండా అడ్డుకోవడం తగని పని. ఇన్నిరోజులుగా తిండితిప్పలు లేనప్పుడు పట్టించుకోనివారికి వలసజీవుల్ని బలవంతంగా ఆపే హక్కుంటుందా? అన్నది ఆలోచించారు. వారి అవసరం నిజంగా వుందనుకుంటే అదనంగా చెల్లిస్తామని, ఇతరత్రా సదుపాయాలు కల్పిస్తామని ఒప్పించాలి. తెలంగాణలో రైసు మిల్లుల్లో పనిచేయడానికి బీహార్ నుంచి కూలీలను రప్పించింది. అలాగే కర్నాటక లేదా ఇతర రాష్ట్రాలు ఇలాంటి నిర్ణయం తీసుకోవాలి. వారికి భరోసా కల్పించాలి. అయితే చివరకు ఈ చర్యను కర్ణాటక వెనక్కి తీసుకుంది. కొద్దో గొప్పో మెరుగైన జీవితాన్ని అందుకోవాలని వలసజీవులు నిరంతం పరుగు లెడుతూవుంటారు. కానీ విపత్కర పరిస్థితులు ఏర్పడితే ఎవరూ తమను ఆదుకోరని వలసజీవులు ఈ లాక్‌డౌన్ కారణంగా అర్థం చేసుకున్నారు.ప్రభుత్వాలు వారి జీవితాలకు భరోసా కలిగించే విధానాలను రూపొందించగలిగితే వలసజీవులు తాము ఉన్నచోటు నుంచి వెనక్కి వెళ్లాలని భావించరు. లాక్‌డౌన్ ప్రకటించాక కాస్త వెనకో ముందో తమతమ స్వస్థలాలకు సులభంగా చేరగలిగేలా చేస్తే బాగుండేది. అలాంటి ఆశ కూడా లేకపోవడం వల్లనే అనేకమంది సొంతూళ్లకు బయలు దేరారు. స్వస్థలాల్లోనే ఎవరికీ కానివాళ్లు, తమది కానిచోట ఎంతటి నిస్సహాయస్థితిలో వుంటారో తెలియంది కాదు. ఎవరినీ నమ్ముకోకుండా, దేన్నీ విశ్వసించకూడాదన్న నమ్మకం కుదిరిన తరవాతనే వీరంతా నడకదారి పట్టారు. అది తమ వల్ల కాదనుకున్నవారూ, నేతల మాటలు నమ్మినవారూ ఎక్కడివారక్కడే ఉండిపోయారు.

ఏ కొద్దిమంది రియల్ఎస్టేట్ వ్యాపారులో, పారిశ్రామికవేత్తలో మానవీయ దృక్పథంతో వారిని ఉన్నచోటే వుంచి, రెండుపూటలా కడపునింపారు. అలాగే కొన్ని స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు కూడా రంగంలోకి దిగి ఆదుకుంటున్న ఉదంతాలు లేకపోలేదు. ప్రభుత్వాలు కూడా ఆమేరకు సహాయం చేస్తున్నాయి. కానీ వలసజీవుల సంఖ్య కోట్లలో వున్నప్పుడు ఎవరు మాత్రం పూర్తిగా ఆదుకోవడం కుదరదు. వ్యక్తులుగా ఎవరికి వారు స్పందించగలిగితేనే ఏదోమేరకు వెరుగైన సాయం అందుతుంది. కానీ సాయం మాట అటుంచి వున్న గూడును ఖాళీ చేయించి పొమ్మనేవారు, చేయడానికి పనులు లేవు గనుక ఫ్యాక్టరీ ఆవరణ విడిచివెళ్లమనేవారు, పని ఆగిపోయింది గనుక నిర్మాణాల వుతున్నచోటులో వుండొద్దని హుకుం జారీచేసేవారు ఎక్కువయ్యారు. దీంతో వారంతా పొట్టచేతబట్టుకుని ఊళ్లకు బయలుదేరారని గుర్తించాలి. పనులు ఉంటాయన్న భరోసా కలిగిస్తే వారు ఉన్న ప్రాంతాలను వదిలి వెళ్లేవారు కాదని కూడా గుర్తించాలి.కారణాలు ఏమైనా పాలకులు బాధ్యత విస్మరిస్తున్నట్లు అనేక సందర్భాల్లో స్పష్టమవుతున్నది. కరోనా సృష్టిస్తున్న విలయంనుంచి ప్రజలను ముఖ్యంగా నిరుపేదలు ఇబ్బందులుపడకుండా ముందస్తు చర్యలు చేపట్టడంలో పాలకులు విఫలమయ్యారనే చెప్పాలి. దీంతో కోట్లాది మంది వలస కార్మికులు పడిన, పడుతున్న ఇక్కట్లు మాటలకు అందడం లేదు. . కరోనా వైరస్ ఏదో రాత్రికి రాత్రి ఒక్క సారిగా వచ్చి విరుచుకుపడలేదు. మొట్టమొదటిసారిగా జనవరి 30న కేరళ రాష్ట్రంలో బయటపడింది. దేశంలోకి ప్రవేశి స్తున్నట్లు సంకేతాలు వెలువడ్డాయి. అప్పటికే ఐక్యరాజ్య సమితి హెచ్చరికలమీద హెచ్చరికలు జారీచేస్తూనే ఉన్నది. కేరళరాష్ట్రం అప్రమత్తమై చర్యలు చేపట్టింది. అప్రమత్తమైన కేంద్రం మార్చి 22న జనతా కర్ఫ్యూతో చర్యలు ప్రారంభించి ఆ తర్వాత లాక్‌డౌన్ ప్రకటించి దశలవారీగా అమలుచేయడం మొదలు పెట్టింది. లాక్‌డౌన్ ప్రకటించిన కేంద్రం పేదల కష్టాలను గాలికి వదిలేసింది.

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో వేర్‌హౌజింగ్ గోడౌన్ కోసం స్థల పరిశీలన చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

నిబంధనలు పాటించాల్సిందే

-సడలింపులపై అధికారుల స్పష్టీకరణ

హైదరాబాద్,మే9(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ సడలింపులతో హైదరాబాద్‌లో వాహనాల సందడి నెలకొంది. మద్యంపై ఆంక్షలు ఎత్తేయడంతో ఇప్పటికే పలువురు వీధుల్లో చేరారు. పలు రంగాలకు సడలింపులు ఇవ్వడంతో ఒక్కసారిగా వాహనాల రద్దీ పెరిగిపోయింది.

పనులకు వెళ్లేవారు మళ్లీ రంగంలోకి దిగారు. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డెక్కడంతో ప్రధాన కూడళ్లలో శనివారం ట్రాఫిక్ స్తంభించింది. వాహనాల రద్దీని నివారించేందుకు కొన్నిచోట్ల ఫ్లైఓవర్లను కూడా తెరిచారు. లాక్‌డౌన్ కారణంగా దాదాపు నెలన్నర రోజులుగా ఆపేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పునరుద్ధరించారు. దీంతో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద మునుపటి సందడి నెలకొంది. సడలింపులను ఆసరా చేసుకుని అనవసరంగా రోడ్డు మీదకు వస్తున్న వారికి పోలీసులు అడ్డుకుని జరిమానాలు విధిస్తున్నారు. రెడ్‌జోన్‌లో ఉన్న హైదరాబాద్‌లో ఐటీ కంపెనీలు, నిర్మాణ రంగం వంటి కొన్ని రంగాలకు మాత్రమే షరతులతో కూడిన సడలింపులు ఉన్నాయని చెబుతున్నారు. ప్రత్యేక పాస్ ఉన్నవారిని మాత్రమే పోలీసులు అనుమతిస్తున్నారు. కాగా, ఎల్బీనగర్ చెక్‌పోస్ట్ వద్ద భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు వాహనదారులను తనిఖీ చేసి పంపిస్తుండటంతో పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. సిగ్నల్స్ పునరుద్ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో వాహనదారులు వస్తుండటంతో కొన్నిచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అనుమతి లేని వారు రోడ్డు మీదకు రావొద్దని పోలీసులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్టుగా ఈనెల 29 వరకు లాక్‌డౌన్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. అయితే ఆయా రంగాలకు సడలింపులు ఇవ్వడంతో ఈ పరిస్తితి ఏర్పడింది. అయితే నిబంధనలు పాటించినంత వరకు ప్రమాదం ఉండకపోవచ్చు.

తెలంగాణలో మరో10 కరోనా కేసులు నమోదు

గాంధీ ఆస్పత్రిలో 376 మంది కరోనా బాధితులకు చికిత్స

కొత్తగా కరోనా మరణాలు నమోదు కాలేదు: మంత్రి ఈటెల

హైదరాబాద్,మే9(ఆర్ఎన్ఎ): తెలంగాణలో గడచిన 24 గంటల్లో 10 కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటెల రాజేందర్ తెలిపారు. ప్రస్తుతం గాంధీ ఆస్పత్రిలో 376 మంది కరోనా బాధితులు చికిత్స పొందుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 1,132కు చేరిందన్నారు. కొత్తగా కరోనా మరణాలు నమోదు కాలేదని మంత్రి ఈటెల మీడియాకు వివరించారు.

కేంద్రం నిబంధనల ప్రకారం మరో 14 జిల్లాల్లో కరోనా లేదు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్

తెలంగాణలో ఉద్యమస్ఫూర్తితో అభివృద్ధి

ఇన్నేళ్ల జీవితంలో ఇలాంటి సిఎంను చూడలేదు

అన్నారంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి

వరంగల్ రూరల్,మే9(ఆర్ఎన్ఎ): కరోనా లాక్‌డౌన్ కాలంలోనూ సీఎం కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ఈ సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిత్యావసర సరుకులు అందించి ధరలను అదుపులో ఉంచారని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి 12 కిలోల బియ్యం, ప్రతి రేషన్‌కార్డుకు రూ. 1500ల చొప్పున ఆర్థిక సాయం అందించారని మంత్రి గుర్తు చేశారు. తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక మంది సీఎంలను చూశాను.. కానీ కేసీఆర్ లాంటి సీఎంను చూడలేదన్నారు. కేసీఆర్ అభివృద్ధిని సైతం ఉద్యమ స్ఫూర్తితో నిర్వర్తిస్తున్నారని, తెలంగాణను దేశంలో నెంబర్‌వన్ స్థానంలో నిలిపారని మంత్రి ఎర్రబెల్లి పేర్కొన్నారు. పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసిందని తెలిపారు. రైతు పండించిన ఆఖరు గింజ వరకు విడుదల చేశారని తెలిపారు. రైతుబంధు పథకం కింద రూ. 7 వేల కోట్లు, కూలీలకు ఉపాధి కల్పించడానికి రూ. 170 కోట్లు, గ్రామ పంచాయతీలకు రూ. 370 కోట్లు సీఎం కేసీఆర్ విడుదల చేశారని మంత్రి ఎర్రబెల్లి గుర్తు చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం సిద్ధం చేసిందని తెలిపారు.

ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రూ. 25 వేల లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ ఒకేసారి మాఫీ చేయడానికి రూ. 1200 కోట్లు

రూపాయి బియ్యానికి మరింత మెరుగు

డోర్ డెలివరీ ద్వారా నాణ్యమైన బియ్యం సరఫరా

సెప్టెంబరు 1నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలుకు నిర్ణయం

అమరావతి,మే9(ఆర్ఎన్ఎ): ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఎపి ప్రభుత్వం సెప్టెంబరు 1నుంచి నాణ్యమైన బియ్యాన్ని లబ్దిదారుల ఇంటికే డోర్ డెలివరీ చేయాలని నిర్ణయించింది. రూపాయికి ఏమీ రాదని తెలిసినా దీనిని మరింత ఖర్చుతో కూడుకున్న పనికి ప్రభుత్వం తెరతీస్తోంది. బహిరంగ మార్కెట్లో దాదాపు 25 నుంచి 50 రూపాయలు నడుస్తున్న బియ్యం దరలను కాదని రూపాయికే ఇవ్వడం, అదీ డోర్‌డెలివరీ చేస్తమాని చెప్పడం ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయాలి. ఇది కేవలం ఓట్లను రాబట్టుకునే పథకం తప్ప మరోటి కాదు. సీఎం జగన్ ఆదేశాలతో నాణ్యమైన బియ్యం రాష్ట్రవ్యాప్తంగా డోర్ డెలివరీ చేయడానికి పౌరసరఫరాల శాఖ సిద్ధమవుతోంది. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం కిరణ్ కుమార్ రెడ్డి కిలో రూపాయికి బియ్యం ధరలను దించారు. ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన కిలో రెండు రూపాయల బియ్యం దశాబ్దాల తరవాత కిలో రూపాయికి దిగడం విడ్డూరం కాక మరోటి కాదు.

అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపంపిణీ వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. రేషన్ పంపిణీలో ఉన్న లోటుపాట్లను సరిదిద్ది అవినీతికి రూపుమాపడంతో పాటు పారదర్శకతకోసం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ప్రకటించింది. అయితే ధరలను సవరించే ప్రయత్నం చేయలేదు. దీనికోసం ప్రత్యేకంగా బియ్యంకార్డులను తీసుకు వచ్చింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో అర్హులైన వారందరికీ కార్డులు మంజూరుచేసే వ్యవస్థనూ మొదలుపెట్టింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ బియ్యం అందించడానికి సామాజిక తనిఖీలో భాగంగా సచివాలయాల్లో లబ్దిదారుల జాబితాను ఉంచడమేకాకుండా, పేరులేని వారు ఎవరికి దరఖాస్తు చేయాలన్నదానిపై కూడా వివరాలు ఉంచింది. వాటి ఆధారంగా దరఖాస్తు చేసిన వారివి కూడా పరిశీలించి వారికి బియ్యం కార్డులను అధికారులు మంజూరుచేశారు. దీన్ని ఇంతటితో వదిలేయకుండా.. అర్హత ఉన్న వారికి బియ్యం కార్డులు మంజూరు అన్నది నిరంతర పక్రియగా ఉంటుందని ప్రభుత్వం స్పష్టంచేసింది. అంతేకాకుండా బియ్యం నాణ్యతపైనకూడా ప్రత్యేక దృష్టిపెట్టింది. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం తినలేని విధంగా ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. మళ్లీ ఆ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి మరలా మార్కెట్లోకి తీసుకు వచ్చేవారు. దీంతో పేదలకు నాణ్యమైన బియ్యం అందకపోవడంతోపాటు, అవినీతి చోటుచేసుకునేది. ఎన్నికల హామీల్లోభాగంగా నాణ్యమైన, తినగలిగే బియ్యాన్ని డోర్ డెలివరీ చేస్తామని ముఖ్యమంత్రి వైయస్.జగన్ హామీ ఇచ్చారు. దాంట్లో భాగంగానే తాజా ఆదేశాలు ఇచ్చారని అంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన బియ్యాన్ని డోర్ డెలివరీ చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే శ్రీకాకుళం జిల్లాలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టింది. నాణ్యమైన బియ్యాన్ని సేకరించడం, ఆ బియ్యాన్ని ప్యాక్ చేయడం, ఇంటికే డోర్ డెలివరీ చేయడాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. నాణ్యమైన బియ్యాన్ని అందుకుంటున్న వారినుంచి అభిప్రాయాలు కూడా స్వీకరించింది. ప్రజలు కూడా పెద్ద ఎత్తున సంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఎందుకంటే మంచి బియ్యం చౌకగా వస్తుంటే ప్రజలు మాత్రం ఎందకు కాదంటారని గుర్తుంచుకోవాలి. ఎక్కడెక్కడ ధాన్యం సేకరించాలి, వాటిని శుద్ధిచేయడమెలా, అదే సమయంలో కల్తీ లేకుండా చూసుకునేలా ఈ విధానాన్ని తీర్చిదిద్దారు. నాణ్యమైన బియ్యం డోర్ డెలివరీని శ్రీకాకుళం జిల్లాలో ఇంటింటికీ మొదలుపెట్టామని పౌరసరఫరాల అధికారి కోన శశిధర్ ప్రకటించారు. పైలట్‌ప్రాజెక్టులో మాకు ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ నాణ్యమైన బియ్యాన్ని డోర్‌డెలివరీ చేయబోతున్నట్లు వెల్లడించారు. పర్యావరణ సంబంధిత అంశాలనూ పరిగణలోకి పరిగణలోకి తీసుకున్నాం. లబ్దిదారులకు పారదర్శక పద్ధతిలో, అవినీతికి తావులేకుండా, నాణ్యమైన బియ్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ విధానాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటించారు. బియ్యాన్ని తీసుకోవడంకోసం లబ్దిదారునికి నాణ్యమైన సంచులను ఉచితంగా అందిస్తున్నాం. ప్రతినెలా 2.3లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యమైన బియ్యాన్ని డోర్‌డెలివరీ చేయడానికి నిర్ణయించుకున్నారు.

దేశంలో 3390 కరోనా పాజిటివ్ కేసులు నమోదు

కరోనా కట్టడికి కేంద్రం కఠిన చర్యలు

కోలుకున్న వారి సంఖ్య 1273

కరోనా రికవరీ రేటు 29.36 శాతం

30మంది బిఎస్ఎఫ్ సిబ్బందికి కరోనా

న్యూఢిల్లీ,మే9(ఆర్ఎన్ఎ): దేశంలో గడిచిన 24 గంటల్లో 3390 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య సంయుక్త కార్యదర్శ లవ్ అగర్వాల్ తెలిపారు. గడిచిన 24 గంటల్లో కరోనా నుంచి కోలుకున్న వారి సంఖ్య 1273గా ఉందని వెల్లడించారు. ఇప్పటి వరకు 216 జిల్లాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాలేదన్నారు. దేశంలో కరోనా రికవరీ రేటు 29.36 శాతంగా ఉందని లవ్ అగర్వాల్ చెప్పారు. దేశం వ్యాప్తంగా 16,540 మంది కరోనా నుంచి కోలుకున్నారని పేర్కొన్నారు. 5231 రైల్వే కోచ్‌లను ఐసోలేషన్ సెంటర్లగా మార్చామని, 215 రైల్వే స్టేషన్‌లో కరోనా బాధితులకు చికిత్స చేస్తామని లవ్ అగర్వాల్ పేర్కొన్నారు. కరోనా పాజిటివ్ కేసుల ఆధారంగా రెడ్, ఆరెంజ్, గ్రీన్ జోన్లుగా ప్రకటిస్తామన్నారు. గత 21 రోజుల నుంచి 29 జిల్లాల్లో , 14 రోజుల నుంచి 36 జిల్లాల్లో, గత 7 రోజుల నుంచి 46 జిల్లాల్లో కరోనా పాజిటివ్ కేసులు లేవని వెల్లడించారు. ప్రస్తుతం భారత దేశంలో కరోనా బాధితుల సంఖ్య 56,683కు చేరుకోగా 1896 మృతి చెందారు. మరోవైపు కరోనా వైరస్ వ్యాప్తిచెందకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. కోవిడ్-19 కట్టడి చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా మే 17వ తేదీ వరకు లాక్ డౌన్ ను పొడిగించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం మరో 30 మంది బీఎస్ఎఫ్ సిబ్బందికి కోవిడ్-19 పాజిటివ్ వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు మొత్తం 235 మంది బీఎస్ఎఫ్ సిబ్బందికి కరోనా వైరస్ సోకినట్లు అధికారులు తెలిపారు. ఢిల్లీలో ఆరుగురు, త్రిపురలో 24 మందికి కరోనా పరీక్షలు చేయగా..వారికి కోవిడ్ -19 పాజిటివ్ వచ్చినట్లు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

పంజాబ్‌లో పెరిగిన కరోనా కేసులు

పంజాబ్ లో కరోనా పాజిటివ్ కేసులు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. శుక్రవారం ఒక్కరోజే కొత్తగా 87 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 1731కు చేరుకుంది. ఇప్పటివరకు 39 మంది మృతి చెందారని పంజాబ్ వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. పంజాబ్ లో కేసులు పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం లాక్ డౌన్ నిబంధనలు మరింత కఠినతరం చేస్తోంది. ప్రజలు ఇండ్లలోనే ఉండి స్వీయ నియంత్రణ పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప రోడ్లపైకి ఎవరూ రాకూడదని సూచనలు జారీచేశారు.

ఒడిషాలో 28రోజుల క్వారంటైన్

కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు విదేశాల నుంచి తిరిగొచ్చిన వారిని 14 రోజులు క్వారంటైన్ లో ఉంచుతున్న విషయం తెలిసిందే. అయితే ఒడిశా ప్రభుత్వం ఈ క్వారంటైన్ కాలాన్ని 14 రోజుల నుంచి 28 రోజులకు పెంచింది. ఈ పీరియడ్‌లో 21 రోజులు సంస్థాగత క్వారంటైన్ 7 రోజులు హోం క్వారంటైన్ గా నిర్ణయించింది. విదేశాల నుంచి ఒడిశాకు వచ్చిన ప్రతీ ఒక్కరూ ఈ నిబంధనలు పాటించాల్సిందే. కోవిడ్-19 (కరోనా వైరస్)ఇంక్యుబేషన్ పీరియడ్ 28 రోజులు కావడంతో

ఒడిశా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

కాశ్మీర్‌లో మరో 30 కేసులు

జమ్మూ-కాశ్మీర్‌లో కరోనా కేసులు నెమ్మదిగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా 30 పాజిటివ్ కేసులు నమోదైనట్లు ప్రభుత్వం వెల్లడించింది. వీటితో కలుపుకొని ఇప్పటివరకు రాష్ట్రంలో నమోదైన కోవిడ్-19 కేసుల సంఖ్య 823కు పెరిగిందని, అయితే వీటిలో 755 కేసులు కాశ్మీర్‌లోనూ, 68 జమ్మూలోనూ నమోదయ్యాయని తెలిపింది. మొత్తంగా 373 మంది కోలుకోగా.. వారిలో కాశ్మీర్ పరిధిలో 318 కోలుకున్నారని వెల్లడించింది. ఇదిలా ఉంటే రెండు ప్రాంతాల్లో కలిపి మొత్తం 450 యాక్టివ్ కేసులు ఉన్నాయని తెలిపింది. అవి వరుసగా.. జమ్మూలో 13, కాశ్మీర్‌లో 437గా వివరించింది. ఇదిలా ఉంటే రెండు ప్రాంతాల్లో కరోనా కారణంగా మొత్తం 9 మంది మరణించగా.. వారిలో కాశ్మీర్ పరిధిలో 8, జమ్మూలో ఒకటి మరణాలు నమోదయ్యాయని ప్రభుత్వం వెల్లడించింది.

మద్యాన్ని ఆన్‌లైన్‌లోనే విక్రయించండి

-తమిళనాడు ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

చెన్నై,మే9(ఆర్ఎన్ఎ): తమిళనాడులో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని మద్రాస్ హైకోర్టు శుక్రవారం ఆదేశించింది. మద్యాన్ని కేవలం ఆన్‌లైన్‌లోనే విక్రయించాలని స్పష్టం చేసింది. మే 17 వరకే ఆన్‌లైన్‌లో లిక్కర్ విక్రయాలను అనుమతిస్తారు. రాష్ట్రంలో మద్యం దుకాణాల వద్ద భౌతిక దూరం పాటించాలనే నిబంధనలను ఉల్లంఘిస్తున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తడంతో హైకోర్టు తాజా ఉత్తర్వులు జారీ చేసింది. కాగా తమిళనాడులో తొలిరోజు మద్యం విక్రయాలు రికార్డు స్థాయిలో రూ 170 కోట్ల మేర సాగాయి. కోవిడ్-19 కేసులు విపరీతంగా పెరుగుతున్న క్రమంలో మద్యం విక్రయాలకు అనుమతి ఇవ్వడం వివాదాస్పదమైంది. ఇక తమిళనాడులో శుక్రవారం ఒక్కరోజే 600 కోవిడ్-19 తాజా కేసులు వెలుగుచూశాయి. వీరిలో 399 మంది చెన్నై నగరానికి చెందిన వారేనని అధికారులు వెల్లడించారు.

మురుగునీటి శుద్ధి కేంద్రాన్నిపరిశీలించిన కెటిఆర్

పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్న మంత్రి

హైదరాబాద్,మే9(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నగరంలోని నె÷-లకెస్ రోడ్డులోని మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామారావు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.. ఈ సందర్భంగా మురుగునీటి శుద్ధి కేంద్రంలో నీటిని కేటీఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శుద్ధి కేంద్రానికి సంబంధించిన పలు విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్ వెంట మేయర్ బొంతు రామ్మోహన్, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్ కుమార్, ఉన్నతాధికారులు ఉన్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇదిలావుంటే నగరంలోని లింగోజిగూడ డివిజన్ పరిధిలో ఉన్న సాయినగర్ కాలనీ ఓపెన్ నాలా విస్తరణ పనులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శ్రీనివాస రావు, మున్సిపల్ అధికారులు పరిశీలించారు. నాలా వెడల్పు కార్యక్రమంలో భాగంగా దాదాపు 14 ఇళ్ల యజమానులు తమ స్థలాలను కొంత మేర బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో డిజిటల్ సర్వే చేసి ఎక్కడి నుంచి పనులు ప్రారంభించాలో అధికారులు మార్కింగ్ చేశారు. నాలా విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న వారికి తగు న్యాయం చేయడానికి కృషి చేస్తానని సుధీర్ రెడ్డి తెలిపారు. బాక్స్ డ్రైన్ నిర్మాణం వల్ల మురుగునీటి ముంపు సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందన్నారు.

అవగాహన లేకుండా రాహుల్ విమర్శలు

ప్రధాని అందరితో చర్చించే నిర్ణయాలు

బిజెపి నేత కౌంటర్

న్యూఢిల్లీ,మే9(ఆర్ఎన్ఎ): వాస్తవాలపై అవగాహన లేకుండా మాట్లాడటం రాహుల్ గాంధీ నైజంగా మారిందని బీజేపీ కౌంటర్ ఇచ్చింది. లాక్‌డౌన్ ఎత్తేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకతతో వ్యవహరించాలంటూ మీడియా ముందు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత సుధాంషు త్రివేది శుక్రవారంనాడు ఘాటుగా స్పందించారు. విపక్షాలు ఇచ్చే సూచనలకు మా ప్రభుత్వం ఎప్పుడూ స్వాగతిస్తుంది. అయితే అవి నిర్మాణాత్మకంగా, అర్థవంతంగా ఉండాలి. రాహుల్‌కు వాస్తవాలు తెలియకపోవచ్చు. ఆయన ధోరణి సహజంగానే అలా ఉంటుంది. వాస్తవాలు తెలుసుకోకుండా, అవగాహన

లేకుండా మీడియా ముందుకు వస్తుంటారని త్రివేది వ్యాఖ్యానించారు. కోవిడ్ వైరస్‌పై పోరాటంలో ప్రధాని అన్ని రాష్ట్రాలను కలుపుకొని వెళ్తున్నారని, జిల్లాల మేజిస్ట్రేట్‌లలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నారని చెప్పారు. ప్రధాని ముఖ్యమంత్రుల మీద విశ్వాసం ఉంచుతుంటే, ముఖ్యమంత్రులు జిల్లా మేజిస్ట్రేట్‌లను విశ్వాసంలోకి తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారని త్రివేది వివరించారు.

దీనికి ముందు రాహుల్ గాంధీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మీడియాతో మాట్లాడుతూ, లాక్‌డౌన్ ఎత్తేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకతతో వ్యవహరించాలని అన్నారు. ఎప్పుడు, ఎలా ఎత్తేయాలన్న విషయంలో ప్రభుత్వానికి అవగాహన ఉలాంటి, ఏయే ప్రమాణాలు, సూత్రాల ఆధారంగా లాక్‌డౌన్ ఎత్తేస్తారో ఆలోచించాలని అన్నారు. ఈ ప్రమాణాలన్నింటిపై కూడా ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ప్రజల ముందుకు రావాలన్నారు. లాక్‌డౌన్ కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న వర్గాలకు ఎలాంటి సహాయ, సహకారాలను అందించకుండా లాక్‌డౌన్ కొనసాగించడం ఎంత మాత్రం శ్రేయస్కరం కాదని సూచించారు. లాక్‌డౌన్ అనేది కేవలం 'ఆన్ - ఆఫ్ స్విచ్' కాదని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

ఎందుకు తగినంతగా కరోనా పరీక్షలు జరగడం లేదు

ఎక్కువ మందికి కరోనా టెస్టులు ఎందుకు చేయడం లేదు

పిల్‌పై ప్రభుత్వానికి హైకోర్టు ప్రశ్న

హైదరాబాద్,మే9(ఆర్ఎన్ఎ): కరోనా పరీక్షలను తగినంతగా ఎందుకు జరపడం లేదని ప్రభుత్వ తీరుపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. మృతదేహాలకు కరోనా పరీక్షలు ఎందుకు చేయడం లేదని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. అనుమానితులకే కరోనా పరీక్షలు చేయాలని ఎందుకు నిర్ణయించారో తెలపాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.కరోనా వైరస్ పరీక్షల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలైంది. రాష్ట్రంలో కరోనా పరీక్షలు జరపడం లేదని పిటిషనర్ విశ్రాంత ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు కోర్టుకు తెలిపారు. ఈ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైకోర్టు విచారించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, కేంద్రం మార్గదర్శకాల ప్రకారమే వ్యవహరిస్తున్నామని హైకోర్టుకు ఏజీ తెలిపారు. లక్షణాలు ఉన్న వారికే పరీక్ష చేయాలని డబ్ల్యూహెచ్ఓ మార్గదర్శకాల్లో ఎక్కడుందని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. కంటైన్ మెంట్ జోన్లలో ప్రజలందరికీ కరోనా పరీక్షలు జరపాలని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. వీలైనంత ఎక్కువ మందికి పరీక్షలు ఎందుకు చేయడం లేదో తెలపాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. పూర్తిస్థాయి పరీక్షలు చేయకపోతే వాస్తవాలు ఎలా తెలుస్తాయని హైకోర్టు ప్రశ్నించింది. గణాంకాలతో గజిబిజి చేస్తే కరోనా వ్యాప్తిపై వాస్తవాలు తెలియదని హైకోర్టు వ్యాఖ్యానించింది. తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 14కు వాయిదా వేసింది.

రైలు దుర్ఘటనపై విచారణకు ఆదేశం-రైల్వేశాఖ వెల్లడి

ముంబై,మే9(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో శుక్రవారం ఉదయం చోటుచేసుకున్న ఘోర రైలు ప్రమాదం పై విచారణకు ఆదేశించినట్లు రైల్వేశాఖ తెలిపింది. పట్టాలపై జనాలు ఉండటాన్ని గమనించిన లోకో పైలట్.. రైలును నిలిపివేసేందుకు ప్రయత్నించారని కానీ ఆ ప్రయత్నం విఫలమైందని రైల్వేశాఖ వెల్లడించింది. రైల్వే ట్రాక్‌పై నిద్రిస్తున్న వలస కూలీలపై నుంచి గూడ్స్ రైలు దూసుకెళ్లిన ఘటనలో దాదాపు 16మంది మృతిచెందగా.. మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కర్మద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జౌరంగాబాద్-జల్నా మార్గంలో ఈ ప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం 6:30 గంటలకు ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు తెలిపారు. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నారని చెప్పారు. లాక్‌డౌన్ వల్ల జల్నాలోని ఐరన్ ఫ్యాక్టరీలో పనిచేసే వలస కూలీలు మధ్యప్రదేశ్‌కు తిరిగి వెళ్లే క్రమంలో ప్రమాదం జరిగినట్టు అధికారులు తెలిపారు. జల్నా నుంచి భూస్వాల్ వరకు నడుచుకుంటూ వెళ్లి అక్కడి నుంచి రైలులో మధ్యప్రదేశ్ వెళ్లాలని వారు భావించారు. అయితే దాదాపు 45 కి.మీ దూరం నడిచాక వారు రైల్వే ట్రాక్‌పై విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు.

క్యాట్‌లో తెలంగాణ విద్యార్థికి ర్యాంక్

అహ్మదాబాద్ ఐఐఎంలో సీటు

హైదరాబాద్,మే9ం(ఆర్ఎన్ఎ): తాజాగా వెలువడిన ఐఐఎం హ్మదాబాద్‌లో తెలంగాణ విద్యార్థికి సీటు దక్కింది. నగరంలోని వనస్థలిపురం ప్రశాంత్ నగర్‌లో నివాసముంటున్న వరకాంతం జంగారెడ్డి, పుష్ప దంపతుల కుమారుడు హేమంత్ రెడ్డి ఐఐఎం అహ్మదాబాద్‌లో 99.13 పర్సంటైల్‌తో 2020-22 అకాడమిక్ ఇయర్‌కు ప్రవేశార్హత పొందాడు. ప్రవేశపరీక్షలో భాగంగా ఫిబ్రవరిలో నిర్వహించిన మౌఖిక పరీక్ష ఫలితాలు శనివారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో తనకు సీటు రావడంతో హేమంత్‌తో పాటు అతని తల్లిదండ్రులు సంతోషంలో ఉన్నారు. హేమంత్ స్వస్థలం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం. అయితే ఉపాధి రీత్యా అతని తల్లిదండ్రులు నగరంలో స్థిరపడ్డారు. కాగా, కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన హేమంత్.. ఏడాది కాలం పాటు టిసిఎస్ కంపెనీలో ఉద్యోగం చేస్తూనే క్యాట్ పరీక్షకు సన్నద్ధమయ్యాడు. అలా ఐఐఎం అహ్మదాబాద్‌కు అర్హత సాధించాడు.

భూమికి క్షేమంగా చేరుకున్న చైనా అంతరిక్ష నౌక

బీజింగ్,మే9(ఆర్ఎన్ఎ): చైనా ప్రయోగాత్మక అంతరిక్ష నౌక శుక్రవారం విజయవంతంగా ల్యాండ్ అయింది. అంతరిక్షంలో శాశ్వత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి, చంద్రుడిపైకి మానవులను పంపేందుకు ఉద్దేశించి చైనా ఈ ప్రయోగాన్ని చేపట్టింది. మంగళవారం దీనిని ప్రయోగించగా, ముందుగా నిర్దేశించిన సైట్‌కు ఇది క్షేమంగా చేరుకున్నట్టు చైనా మ్యాన్‌డ్ స్పేస్ ఏజెన్సీ తెలిపింది. అంతరిక్ష నౌక క్యాబిన్ నిర్మాణం చెక్కు చెదరకుండా ఉన్నట్టు పేర్కొంది. అంతరిక్ష కక్ష్యలో రెండు రోజుల 19 గంటలు ఉందని, అనేక పరిశోధనలు పూర్తి చేసిందని స్పేస్ ఏజెన్సీ తెలిపింది. అంతరిక్ష నౌకలు తిరిగి భూవాతావరణంలోకి ప్రవేశించే సమయంలో అధిక ఉష్ణోగ్రతలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, నౌక తిరిగి రావడం ద్వారా ఉష్ణ నిరోధకత సామర్థ్యాలను ధ్రువీకరించిందని వివరించింది. 2022 నాటికి చైనా పూర్తి చేయాలనుకుంటున్న స్పేస్ స్టేషన్‌కు స్పేస్‌షిప్ ఏదో ఒక రోజు వ్యోమగాములను మోసుకెళ్తుందని ఏజెన్సీ భావిస్తోంది. అలాగే చంద్రుడిపైకి మానవులను చేర్చాలన్నది ఈ మిషన్ లక్ష్యం. స్పేస్‌క్రాఫ్ట్ గత మోడల్‌లో అంతరిక్షంలోకి ముగ్గురిని మాత్రమే పంపే సామర్థ్యం కలిగి ఉండగా, తాజా మోడల్‌లో ఆ దానిని ఆరుగురికి విస్తరించింది.

మద్యం అమ్మకాలలో లాక్‌డౌన్ స్ఫూర్తికి విఘాతం: భట్టి

ఖమ్మం,మే9(ఆర్ఎన్ఎ): కరోనా నియంత్రణకు ప్రపంచ దేశాలన్నీ చర్యలు తీసుకుంటున్నాయని సీఎల్పీ నేత భట్టి భట్టి విక్రమార్క తెలిపారు. అయితే ప్రజలు లాక్‌డౌన్‌కు కట్టుబడి ఉన్నా మద్యం షాపులు తెరచి ఇన్నాళ్ల శ్రమ వృథా చేశారని తప్పుబట్టారు. పోలీస్ కాపలా పెట్టిమరీ మద్యం అమ్మిస్తున్నారని, పేద ప్రజలు మరణించినా మద్యం వల్ల వచ్చే ఆదాయమే ముఖ్యమా? అని భట్టి ప్రశ్నించారు. ఆర్థిక పరిస్థితి బాగాలేనప్పుడు రూ.21వేల కోట్లతో టెండర్లు అవసరమా అని నిలదీశారు. కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరాకైనా నీళ్లిచ్చారా? అని ప్రశ్నించారు. దోపిడీని ప్రశ్నిస్తే తిడుతున్నారని, విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తామని భట్టి విక్రమార్క హెచ్చరించారు. ఏ సమస్య ప్రస్తావించినా ఇలా ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. ధాన్యం కొనుగోళ్లపై అడిగితే విమర్శలు చేయడం ఎంతవరకు సబబని అన్నారు.

అయోధ్య కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

కూల్చివేత కేసును త్వరగా ముగించాలని సిబిఐకి ఆదేశాలు

ఆగస్ట్ 31లోగా పూర్తి చేయాలని డెడ్‌లైన్

న్యూఢిల్లీ,మే9(ఆర్ఎన్ఎ): హిందూవులు చిరకాల స్వప్నం అయోధ్య రామమందిర నిర్మాణానికి ఓ వైపు అడుగులు పడుతున్న వేళ.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలను జారీచేసింది. బాబ్రీ మసీదు కూల్చివేత కేసును ఆగస్ట్ 31లోపు పూర్తి చేయాలని లక్నో సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. విచారణ పూర్తిచేసి తుది తీర్పును కూడా వెలువరించాలని కోర్టు తెలిపింది. ఈ కేసులో బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ, అశోక్ సింఘాల్, మురళీ మనోహర్ జోషీ, ఉమాభారతి, వినయ్ కటియార్, గిరిరాజ్ కిషోర్, నాటి యూపీ సీఎం కళ్యాణ్‌సింగ్ కూడా ఉన్నారు. కరసేవకులను రెచ్చగొట్టి కుట్ర పూరితంగానే మసీదును కూల్చివేశారని (కుట్ర) ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దాదాపు 28 ఏళ్ల పాటు కోర్టుల్లో విచారణ సాగుతున్న ఈ కేసును సుప్రీంకోర్టు తాజాగా తెరపైకి తీసుకురావడం చర్చనీయాంశంగా మారింది. అయోధ్య వివాదంపై తీర్పును వెలువరిస్తున్న స

కైలాష్-మానసరోవర్ యాత్రాకాలాన్ని తగ్గించే 80 కిలోమీటర్ల రహదారిని ప్రారంభించిన రక్షణ మంత్రి శ్రీ రాజనాథ్ సింగ్



హైదరాబాద్, మే 9:కైలాష్-మానసరోవర్ యాత్రకు, సరిహద్దు ప్రాంత అనుసంధాన మార్గానికి కొత్త శకం ప్రారంభం అయింది. ధార్చుల (ఉత్తరఖండ్) నుండి లిపులేఖ్ (చైనా సరిహద్దు) ను కలుపుతూ రహదారి మార్గాన్ని ఒక ప్రత్యేక కార్యక్రమంలో రక్షణ మంత్రి శ్రీ రాజనాథ్ సింగ్ ప్రారంభించారు. పిథోర్ఘర్ నుండి గుంజి కి వాహనాల రాకపోకలను జెండా ఊపి ప్రారంభించారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ కి ఒక ప్రత్యేక దార్శనికత ఉందని శ్రీ రాజనాథ్ సింగ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. ఈ కీలకమైన మార్గం పూర్తి కావడంతో స్థానికులు, యాత్రికుల దశాబ్దాల కల సాకారమైందని శ్రీ రాజనాథ్ సింగ్ తెలిపారు. ఈ రహదారి మార్గం ఏర్పాటు కావడం వల్ల స్థానిక వ్యాపారాలు పెరిగి ఆర్థిక కార్యకలాపాలు మరింత పెరుగుతాయని ఆయన అన్నారు.

హిందూ, బుద్ధ, జైనులకు పవిత్రమైన కైలాష్-మానసరోవర్ మార్గం పూర్తి కావడం వల్ల ఇక నుండి ఈ యాత్రను 2-3 వారాల కాకుండా ఒక వారానికే పూర్తి చేయవచ్చని శ్రీ రాజనాథ్ సింగ్ వెల్లడించారు. ఈ రహదారి ఘటిభగర్ నుండి ప్రారంభమై కైలాష్-మానసరోవర్ ప్రవేశ ద్వారమైన లిపులేఖ్ పాస్ వరకు ఉంటుంది. ఇది 80 కిలోమీటర్ల రహదారి, సముద్ర మట్టానికి 6,000 నుండి 17,060 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తవడంతో, కఠినతరమైన ఎత్తైన భూభాగం గుండా కష్టతరమైన పర్వతారోహణను ఇప్పుడు కైలాష్-మానసరోవర్ యాత్ర యాత్రికులు నివారించవచ్చు. సిక్కిం లేదా నేపాల్ మార్గాల వెంబడి కైలాష్-మానసరోవర్ యాత్ర రెండు మూడు వరాల పాటు సాగేది. 90 కిలోమీటర్ల నడవాల్సి వచ్చేది, దీని వల్ల వయోవృద్ధులకు ఇబ్బందులు ఎదురయ్యేవి. ఇప్పటి వరకు ఉన్న మార్గాల వల్ల భారత భూభాగం లో 20 శాతం, చైనా భూభాగంలో 80 శాతం యాత్ర చేయాల్సి ఉండేది. ఇపుడు ఘటిభగర్-లిపులేఖ్ మార్గం వల్ల యాత్ర అటుదిటు అయింది, మానసరోవర్ యాత్ర ఇక నుండి 84 శాతం భారత భూభాగం, 16 శాతం చైనా భూభాగం నుండి చేయవచ్చు. ఇది నిజంగా ఒక చారిత్రకమని రక్షణ మంత్రి వ్యాఖ్యానించారు. సరిహద్దు రహదారుల సంస్థ (బిఆర్ఓ) ఇంజినీర్లు, సిబ్బంది అంకితభావమే ఈ విజయానికి కారణమని రక్షణ మంత్రి ప్రశంసించారు. రహదారి నిర్మాణం సందర్భంగా అసువులు బాసిన వారికి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. కోవిడ్-19 సమయంలో కూడా తమ కుటుంబాలకు దూరంగా ఈ కార్యాన్ని పూర్తి చేసిన బిఆర్ఓ సిబ్బందిని రక్షణ మంత్రి అభినందించారు. మొదట్నుంచి కూడా బిఆర్ఓ కుమాన్, గర్వాల్ ప్రాంతాల అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తున్నాయని శ్రీ రాజనాథ్ సింగ్ అన్నారు. బిఆర్ఓ డైరెక్టర్ జనరల్ లెఫ్టనెంట్ జనరల్ హరిపాల్ సింగ్ మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణంలో అనేక ఇబ్బదులు ఎదురయ్యాయని అన్నారు. నిరంతరంగ మంచు కురవడం, చాల నిటారుగా ఉన్న ఎత్తైన ప్రదేశాలు, వాతావరణ పరిస్థితులు తమ పనిని సంవత్సరానికి 5 నెలలకు మాత్రమే పరిమితం చేశాయని ఆయన అన్నారు. దీనితో పాటు అకస్మాత్తుగా వానలు, వరదలు రావడం వల్ల చాలా నష్టం జరిగింది. మొదటి 20 కిలోమీటర్లు కొండలన్నీ చాల గట్టి రాళ్లతో ఉండడంతో, వాటి గుండా మార్గం వేసుకుంటూ వెళ్ళడానికి అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, 25 యంత్రాలు కూడా పక్కనే ఉన్న కాళీ నదిలో పడి ధ్వంసం అయ్యాయని ఆయన వెల్లడించారు. ఇన్ని అడ్డంకులున్నప్పటికీ బిఆర్ఓ తన పని సామర్థ్యాన్ని 20 రేట్లు పెంచి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించిందని అన్నారు. ఈ ప్రాంతాలకు వందలాది టన్నుల గల సామాగ్రిని తరలించడానికి హెలీకాప్టర్లను కూడా వినియోగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్షణ దళాల చీఫ్ జనరల్ బిపిన్ రావత్, ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవనే, రక్షణ కార్యదర్శి డాక్టర్ అజయ్ కుమార్, అల్మోరా (ఉత్తరాఖండ్) లోక్ సభ సభ్యుడు శ్రీ అజయ్ తమ్టా, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సేవ చేయడం అభినందనీయం కుమ్మరి శంకర్

వేములవాడ, మే 9 (నేటినిజం ప్రతినిధి) : ఆపత్కాలంలో నిరుపేదలను ఆదుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యతని జిల్లా బిజెపి పార్టీ దళిత యువ మోర్చా అధ్యక్షుడు కుమ్మరి శంకర్ పేర్కొన్నారు

ఈ సందర్భం గా శంకర్ మాట్లాడుతూ . నిరుపేదలకు బాసటగా నిలిచిన అంబేద్కర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు ,మరియు 40రోజుల నుండి అన్నదాన కార్యక్రమాన్నినిరంతరం కొనసాగిందని, దీనికి దాతలకు ,సేవలందించిన యూత్ సభ్యులకు కుమ్మరి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు

కరోనా లాక్ డౌన్ నేపద్యంలో ఇబ్బందులు పడుతున్న 500 మంది పేదలు, ప్రతి రోజు మూడు వందల మంది అన్నదానం చేశామని అని అన్నారు పేదలకు అన్నదానం చేయడం మనసుకు తృప్తిని అనిపించిందన్నారు. ఆదివారంతో ముగియనున్నట్టు తెలిపారు సామాజిక బాద్యతగా ప్రతీ ఒక్కరు నిరుపేదలకు తోచిన సహాయం అందించాలన్నారు.

ఇదే స్ఫూర్తితో మరింత మంది నిరుపేదలకు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి సతీష్, తాళ్లపెల్లి ప్రశాంత్, పెంట విజయ ,గుడిసె మల్లేష్ ,పెంట బాబు ,తాళ్లపెల్లి అశోక్ ,జంగం అనిల్ ,పొత్తూరి నరేష్ ,అన్వేష్ ,సంపత్ ,లక్ష్మణ్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు .

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం....

భద్రాద్రి-కొత్తగూడెం, మే 9: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్నారనీ సహకార సంఘం అధ్యక్షులు లేళ్ల వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. జూలూరుపాడు మండల కేంద్రంలో శనివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లాక్ డౌన్ నిబంధనలు అమలులో ఉన్నా రైతుల రుణాల మాఫీ కోసం రూ.1200 కోట్లు విడుదల చేశారని, దీని ద్వారా 5.50 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. వానాకాలం రైతుబంధు పథకం కోసం రూ.7 వేల కోట్లు విడుదల చేయటంతో 57 లక్షల మందికి సాయం అందుతుందన్నారు. రైతాంగం కోసం శ్రమిస్తున్న కేసీఆర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడియా సోనిక్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు చౌడం నరసింహారావు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

లండన్ కేర్ సెంటర్‌లో పెరుగుతున్న మరణాలు

లండన్,మే9(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ మహమ్మారి బారిన పడి మరణిస్తున్న వృద్ధుల సంఖ్య లండన్‌లోని కేర్ సెంటర్లలో రోజు రోజుకు పెరిగిపోతోంది. లండన్‌లో ఇప్పటి వరకు కరోనా మృతుల సంఖ్య 5,890కు చేరుకుంది. కేర్ సెంటర్లలో కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్యను ఎందుకో ఇందులో కలపలేదు. ఐదేళ్ల క్రితంతో పోలిస్తే కేర్ సెంటర్లలో మరణాల సంఖ్య నాలుగింతలు పెరిగిందని, కరోనా కారణంగా మృతుల సంఖ్య పెరిగిందని సామాజిక కార్యకర్త కేట్ బెర్రాని తెలిపారు. కేర్ సెంటర్ల నుంచి కరోనా వైరస్ లక్షణాలను కలిగిన వృద్ధులను జనరల్ ఆస్పత్రులకు పంపిస్తున్నంటే వారికి కరోనా సోకిందని గుర్తించి కూడా ఆస్పత్రి ఏమీ లేదంటూ వెనక్కి పంపిస్తున్నారని, దాని వల్ల కేర్ సెంటర్లలో కరోనా బాధితుల సంఖ్య పెరిగిపోతోందని కేట్ ఆరోపించారు. ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, దీనిపై దర్యాప్తునకు ఆదేశించామని 'కేర్ క్వాలిటీ కమిషన్' తెలియజేసింది. వృద్ధులన్న కారణంగానే కేర్ సెంటర్ల నుంచి వచ్చిన వారికి కరోనా సోకిందని గుర్తించినప్పటికీ వెనక్కి పంపిస్తున్నారని, ఇది చట్టవిరుద్ధమని, దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని కమిషన్ స్పష్టం చేసింది. బ్రిటన్‌లో కరోనా వైరస్ కేసులు రెండు లక్షలు దాటిపోగా, మృతుల సంఖ్య 31 వేలు దాటేసింది.

ఏపీలో మద్యం షాపులను తగ్గిస్తూ ఉత్తర్వులు

తాడేపల్లి, మే 9: మద్య నియంత్రణ, నిషేధం దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో మొత్తంగా 33శాతం వైన్ షాపులు తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మద్యం దుకాణాల సంఖ్య 2934కు తగ్గనుంది. గతంలోనే 40శాతం బార్లు, 20శాతం షాపులను తొలగించిన ప్రభుత్వం తాజాగా మరో 13శాతం వైన్స్ షాపులను రద్దు చేసింది. ఈనెలఖరు వరకు దుకాణాలు తీసివేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ వల్ల గతంలోనే 4380 మద్యం షాపులను 3500లకు తగ్గించిన విషయం తెలిసిందే.

ఇళ్లకే పరిమితమైన వారి కోసం

పోస్టాఫీజుల ద్వారా రెండో విడత ఆర్థికసాయం

కరోనాతో సహజీవనం తప్పేలా లేదు

సిద్దిపేట,మే9(ఆర్ఎన్ఎ): కరోనా నేపథ్యంలో ఇళ్ళకే పరిమితమైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రూ.1500 రెండవ విడత ఆర్థిక సాయాన్ని పోస్టాఫీసుల ద్వారా ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తెలిపారు. సోమవారం నుంచి పోస్టాఫీసుల ద్వారా ఈ మొత్తాన్ని అందజేయనున్నట్లు మంత్రి ట్విట్టర్ వేదికగా మంత్రి తెలిపారు. గత వారమే కొంత మందికి బ్యాంకుల ద్వారా ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది. బ్యాంకుల్లో, పోస్టాఫీసుల్లో డబ్బులు డ్రా చేసుకునేందుకు అందరూ ఒకే సారి వెళ్ళవద్దని, తప్పనిసరిగా భౌతిక దూరాన్ని పాటించాలని మంత్రి సూచించారు. మిగిలిన 5 లక్షల 38 వేల మందికి పోస్టాఫీసుల ద్వారా ఇవ్వనున్నట్లు, ఇందుకు సంబందించిన మొత్తాన్ని ఇప్పటికే ఆర్థిక శాఖ విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఇదిలావుంటే కరోనాతో సహజీవనం తప్పేటట్లు లేదని మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట అంబేద్కర్ నగర్‌లో మంత్రి శనివారం పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. కరుణ క్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1,400 మందికి మంత్రి హరీశ్ రావు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ... అర్హులందరికీ రెండో విడత రూ. 1,500 చొప్పున పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో రాష్ట్రంలో అనేకమంది సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. సిద్దిపేటలో ఇప్పటికే 12 వేల మందికి సహాయం అందించినట్లు చెప్పారు. సిద్దిపేట గ్రీన్ జోన్‌లో ఉన్నా నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు. మాస్కు ధరించకుంటే రూ. వెయ్యి జరిమానా తప్పదన్నారు. ప్రజలందరి సహకారంతో కరోనాను విజయవంతంగా ఎదుర్కొందామని పేర్కొన్నారు.

ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుంది...

ఖానాపూర్ మే 9:రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించే ప్రక్రియలో భాగంగా ఖానాపూర్ మండలం మంగళివారిపేట, నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందుబాటులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు, ఇక్కడ మాట్లాడే నేతలు వారి పాలనలో ఉన్న ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా గురించి తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఛత్తీస్‌ఘడ్‌లో రెండున్నర ఎకరాల దిగుబడికి 15 క్వింటాన్లను మాత్రమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తాం, మిగతా ధాన్యాన్ని రైతే భరించాలని జీవోను విడుదల చేశారని తెలియజేశారు. కానీ కరోనా మహమ్మారి కారణంగా తెలంగాణ ప్రభుత్వం అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ రైతులకు మద్దతుగా ముఖ్యమంత్రి కేసీఆర్ వెన్నుదన్నుగా నిలబడ్డారన్నారు.

కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయాన్ని బట్టి దేశం మొత్తం కూడా గర్వపడి, అభినందనలు తెలియచేస్తుందన్నారు ఎమ్మెల్యే. వరి ధాన్యం, మొక్కజొన్నతో పాటు ఇతర పంటలన్ని కలిపి రూ.35 కోట్ల విలువ చేసే యాసంగి పంటలను తెలంగాణ ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతుకు భరోసా ఇస్తుంది, ఈ ఆపద సమయంలో కూడా రైతుపై ఏమాత్రం భారం పడకూడదనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఈ యాసంగి పంటను నియోజకవర్గ వ్యాప్తంగా చూస్తే మన నర్సంపేట నియోజకవర్గంలో రెండు పంటలు కలిపి దాదాపుగా 3 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు పంట వచ్చిందన్నారు. ఇవే గాక రైతులు ఇతర పంటలను కూడా విపరీతంగా పండించడం జరిగిందని, మొత్తంగా నర్సంపేట నియోజకవర్గంలో 4లక్షల మెట్రిక్ టన్నుల పంటను ఈసారి రైతులు చాలా కష్టపడి పండించారని, చిట్టచివరి గింజవరకు మద్దతు ధరకే కొనుగోలు చేస్తాం అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

జీఐఎఫ్‌టీ-ఐఎఫ్ఎస్‌సీలోని అంతర్జాతీయ ఎక్స్ఛేంజీలలో రూపాయి-డాలర్ ఫ్యూచర్స్ మరియు ఆప్షన్స్ కాంట్రాక్టులను ప్రారంభించిన శ్రీమతి నిర్మలా సీతారామన్

హైదరాబాద్, మే 9:తకేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఈ రోజు రెండు అంతర్జాతీయ ఎక్స్ఛేంజీలపై రూపాయి-డాలర్ (ఐఎన్ఆర్-యుఎస్డి) ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాంట్రాక్టులను ప్రారంభించారు. బీఎస్ఈ యొక్క ఇండియా ఐఎన్ఎక్స్, ఎన్ఎస్ఈకి చెందిన ఎన్ఎస్ఈ-ఐఎఫ్ఎస్‌సీ ఎక్స్ఛేంజీలపై ఎన్ఆర్-యుఎస్డీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాంట్రాక్టులను మంత్రి ప్రారంభించారు. గాంధీనగర్‌లోని జీఐఎఫ్‌టీ ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ నందు వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా మంత్రి దీనిని ప్రారంభించారు. గడిచిన దశాబ్ద కాలంలో లేదా భారతదేశానికి సంబంధించిన ఆర్థిక సేవల్లో గణనీయమైన మార్కెట్ వాటా ఇతర అంతర్జాతీయ ఆర్థిక కేంద్రాలకు మారింది. వివిధ రకాల వ్యాపారాలను భారతదేశానికి తీసుకురావడం ఆర్థిక కార్యకలాపాల పరంగానూ ఉపాధి పరంగా లబ్ధి పొందేందుకు గాను చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. జీఐఎఫ్‌టీ-ఐఎఫ్ఎస్‌సీలోని అంతర్జాతీయ ఎక్స్ఛేంజీలలో రూపాయి -డాలర్ ఫ్యూచర్స్ మరియు ఆప్షన్స్ కాంట్రాక్టులను ప్రారంభించడం ఈ దిశగా ఒక ముందడుగు. జీఐఎఫ్‌టీ-ఐఎఫ్ఎస్‌సీ లావాదేవీల్లో ప్రపంచ వ్యాప్తంగా పాల్గొనే వారందరికీ అన్ని టైమ్స్‌జోన్లలో 22 గంటలు ఇది అందుబాటులో ఉండనుంది. జీఐఎఫ్‌టీ-ఐఎఫ్ఎస్‌సీ వద్ద ప్రపంచ స్థాయి వ్యాపార వాతావరణంతో పాటుగా తక్కువ పన్ను వ్యవస్థ అందుబాటులో ఉంచడం వల్ల ఐఎన్ఆర్- యుఎస్డీ కాంట్రాక్టులు అధిక మొత్తంలో భారత్‌కు తీసుకువస్తుందని భావిస్తున్నారు. ఇది ఐఎఫ్ఎస్‌సీ ద్వారా భారీ మొత్తంలో ప్రపంచ భాగస్వామ్యాన్ని భారత్‌కు తీసుకురావడంతో పాటుగా భారతదేశం యొక్క ఐఎఫ్ఎస్‌సీని ప్రపంచ వ్యాప్తంగా అనుసంధానిస్తుంది.

మార్కెట్ యార్డు ప్రాంతంలో కరోనా వ్యాప్తి చెందకుండా శానిటైజేషన్ చేపట్టిన దృశ్యం

మరో ఏడాదిలో తెలంగాణకు ఉజ్వల భవిష్యత్

చైనా నుంచి భారత్‌కు రానున్న పలు కంపెనీలు వరంగల్‌లో స్థాపించేందుకు అవకాశాలు ఎక్కువ

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

మహబూబాబాద్,మే9(ఆర్ఎన్ఎ): మరో ఏడాది కాలంలో తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తు రానున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కరోనా కారణంగా చైనాలో మూతపడే పరిశ్రమలు మన తెలంగాణకే రానున్నాయి అన్నారు. ఇందుకు సీఎం కేసీఆర్, ఐటీ శాఖా మంత్రి కేటీఆర్‌ల కృషి ఎంతో ఉందన్నారు మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసాక, జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆ పరిశ్రమలను వరంగల్‌లోనే పెట్టాలనే సంకల్పంతో కేసీఆర్, కేటీఆర్‌లు ఉన్నారని తెలిపారు. ఆ విధంగా వరంగల్ కూడా అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. మరో ఏడాది పాటు కరోనా వైరస్ కష్టాలు ప్రపంచం మొత్తానికి ఉండనున్నాయన్నారు. ఈ లోగా చైనా పరిశ్రమలు ఇండియాకే రావాలని నిర్ణయించాయి. ప్రధాని మోడీని ఆ పారిశ్రామికవేత్తలు సంప్రదించి, తమ పరిశ్రమలను తెలంగాణలోనే పెడతామని చెప్పాయని, ఇష్టం లేకున్నా, మోడీ ఆ పరిశ్రమలను తెలంగాణకు రావడానికి అంగీకరించారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చెప్పారు. ప్రస్తుతం వరంగల్ జిల్లా కేంద్రానికి అవుటర్ రింగ్ రోడ్డు వస్తున్నదని తెలిపారు. ప్రస్తుతం వరంగల్‌లో మంచినీటి వసతి ఉందని, దేవాదుల, ఎస్సారెస్పీ, కాళేశ్వరం నీరు అందుతున్నదని దీంతో ఇటు రైతాంగం బాగుపడుతుందన్నారు. ఇక పరిశ్రమలు కూడా వస్తే, చదువుకున్న వాళ్ళకు ఉద్యోగాలు, ఉపాధి కూడా లభిస్తాయని మంత్రి చెప్పారు. కరోనా వైరస్ విస్తరణ, పరిస్థితులను బట్టి లాక్ డౌన్ ఉంటుందని, లాక్ డౌన్‌ని పకడ్బందీగా నిర్వహించి మనమంతా ఆరోగ్యంగా ఉండాలన్నారు. అంతేగాక ఈ సమయంలో నిరుపేదలను ఆదుకోవాలని దాతలు, నేతలు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. స్థానికంగా ఉండే అశోక్ రెడ్డి, శ్రీనివాస్ తదితరుల సహకారంతో నిత్యావసర సరుకులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాలను మంత్రి అభినందిం చారు.

మరింత పక్కాగా టెలి మెడిసిన్

ప్రాథమికారోగ్యకేంద్రాలకు బైకులు

డాక్టర్ల సూచనల మేరకు వెంటనే మందులు అందేలా చూడాలి

అదికారులతో సమీక్షలో సిఎం వైఎస్ జగన్

అమరావతి,మే8(ఆర్ఎన్ఎ): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బైకులను వీలైనంత త్వరగా అందుబాటులో ఉంచాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఇందుకు అవసరమైన బైకులు కొనుగోలు చేసి అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. డాక్టర్లు ప్రిస్క్రిప్షన్ ఇవ్వగానే 24 గంటల్లోగా మందులు అందేలా చూడాలని, దీని కోసం సిబ్బందికి బైకు, థర్మో బ్యాగులు కూడా తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. టెలి మెడిసిన్‌ను మరింత విజయవంతంగా కొనసాగించాలని అధికారులకు సూచించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోవిడ్-19 నివారణ చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడుతూ.. కుటుంబ సర్వే ద్వారా గుర్తించిన వారందరికీ పరీక్షలు పూర్తి చేశామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. దీనిపై మాట్లాడిన వైఎస్ జగన్ పరిస్థితులను ఎదుర్కోవడానికి అన్ని రకాలుగా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్స్ ఏర్పాటు కూడా దీంట్లో భాగమని తెలిపారు. కోవిడ్-19 కాకుండా ఇతర కేసులు ప్రతి రోజు ఎన్ని వస్తున్నాయన్న దానిపై వివారాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి వైద్య, ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి సహా పలువురు అధికారులు హాజరయ్యారు.

విదేశాల నుంచి వచ్చిన వారి క్వారంటైన్

÷లాక్‌డౌన్ సడలింపుల అనంతరం విదేశాల్లో చిక్కుకుపోయిన వారు దేశంలోకి వచ్చే కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. గల్ఫ్ నుంచే కాకుండా యూకే, యూఎస్ నుంచి కూడా కొంత మంది వచ్చే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు. అయితే రాష్ట్రానికి వచ్చే వారందరికీ క్వారంటైన్ సదుపాయం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పా1టు చేస్తున్న షెల్టర్లు, క్వారంటైన్ కేంద్రాలు బాగుండేలా చూడాలన్నారు. నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన క్వారంటైన్‌లో ఉన్న 75 వేలకు పైగా పడకలను ముందస్తుగా వినియోగించుకోవాలని, వాటి సంఖ్యను 1 లక్ష వరకు పెంచాలని అధికారులను ఆదేశించారు. 75 వేల క్వారంటైన్ పడకలు వినియోగించినా, మిగిలినవి స్పేర్‌లో ఉంచాలని, వాటన్నింటిలో ఏ లోటు లేకుండా నదుపాయాలు కల్పించాలని, క్వారంటైన్‌లలో నదుపాయాలను మెరుగుపర్చడంపై దృష్టి పెట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అదేశించారు.

వ్యవసాయంపై సమీక్ష

బత్తాయి రిటైల్ అమ్మకాల్లో ప్రభుత్వం కొంత సబ్సిడీ ఇవ్వాలన్న అధికారుల సూచనకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. పసుపు, మొక్కజొన్నకు కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తుండగా, పక్క రాష్ట్రాలలో ధరలు అమలు చేయకపోవడంతో అక్కడి నుంచి రైతులు ఆ పంటలు తీసుకువస్తున్నారని అధికారులు సీఎంకు తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి పసుపు, మొక్కజొన్న తక్కువ ధరకే వస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. పక్క రాష్ట్రాల నుంచి పసుపు, మొక్కజొన్న ఇక్కడికి వస్తే రాష్ట్రరైతులకు నష్టం వస్తుందని, దానిని నివారించాలని అధికారులు కోరారు. ఈనెల 30వ తేదీన రైతు భరోసా కేంద్రాల ప్రారంభానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

రైతు భరోసా పథకంలో మిగిలిపోయిన వారెవరైనా ఉంటే 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, మరుసటి రోజు గ్రామ, వార్డు సచివాలయాల్లో జాబితాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు మండల వ్యవసాయ అధికారులు ఇచ్చే పాస్‌లు అనుమతించాలని అధికారులకు ముఖ్యమంత్రికి సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తెరుచుకుంటున్న దుకాణాల వద్ద భౌతిక దూరం పాటించేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించారు. మాస్కులు ధరించేలా అవగాహన కలిగించాలన్నారు. ఇప్పటికి 6 కోట్లకు పైగా రాష్ట్ర ప్రభుత్వం మాస్కులు పంపిణీ చేసిందని, ప్రతిరోజూ 42 లక్షల మాస్కుల తయారీ చేస్తుందని వివరించారు.

÷రాష్ట్రంలో అదనంగా మరో ఫిషింగ్ హార్బర్, 2 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనుమతిచ్చారు. విజయనగరం జిల్లాలో ఒక ఫిషింగ్ హార్బర్ నిర్మించనున్నారు. దీంతో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం 9కి చేరనుంది. వీటితో పాటు విశాఖపట్నం జిల్లాలోని భీమిలి, నక్కపల్లిలో మరో 2 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. దీంతో కొత్త ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల సంఖ్య 3కు పెరిగింది.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com